నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

కుల్గామ్‌లో ఎన్‌కౌంటర్.. ఉగ్రవాది హతం

శ్రీనగర్, నవంబర్ 20:: జమ్మూకశ్మీర్‌లో శనివారం భద్రతా దళాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. కుల్గామ్‌లోని అమ్షుజీ ప్రాంతంలో కాల్పులు చోటు చేసుకున్నాయి. ఉగ్రవాదులకు సంబంధించి సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకొని తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంటున్నది. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతుందని పోలీస్ తెలిపారు. ఇదిలా ఉండగా.. బుధవారం కుల్గామ్‌లో భద్రతా దళాలతో జరిగిన జంట ఎన్‌కౌంటర్లలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (ఖీఈ), హిజ్బుల్ ముజాహిదీన్ (ఊఓ) జిల్లా కమాండర్‌లతో సహా ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. దక్షిణ కాశ్మీర్ జిల్లాలోని గోప్లాపోరా, పోంబే ప్రాంతాల్లో ఎన్‌కౌంటర్లు జరిగాయి.

హైదరాబాద్ ఆదివారం 21-11-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 88 పేజీలు:4 వెల: రూ.1/-

తెలంగాణ అటవీ అధికారులతో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా డీజీ భేటీ

హైదరాబాద్ , నవంబర్ 20: తెలంగాణకు చెందిన అటవీ అధికారులతో అరణ్య భవన్‌లో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ అనూప్ సింగ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అటవీ భూముల సర్వే, ఖచ్చితమైన సరిహద్దుల గుర్తింపు, పెరిగిన పచ్చదనం అధ్యయనం, ఇతర ఫారెస్ట్రీ పద్ధతుల్లో అధునాతన సాంకేతిక పద్ధతుల వినియోగంపై చర్చించారు.

అటవీ భూముల మళ్లింపుకు కేంద్ర పర్యావరణ శాఖ నేతృత్వంలో పనిచేస్తూ, క్రమానుగత పద్ధతిలో అనుమతులకు వేదికైన పరివేశ్ పోర్టల్, అలాగే కంపా నిధులతో చేపట్టే ప్రత్యామ్నాయ అటవీకరణ పనుల పర్యవేక్షణకు ఉద్దేశించిన ఈ-గ్రీన్ వాచ్ పోర్టళ్ల పనితీరుపై చర్చించారు.

ఈ పోర్టళ్లు మరింత సరళతరంగా ఉండేందుకు, అవసరమైన మార్పు చేర్పులు చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఆరా తీశారు. తెలంగాణ అటవీ శాఖ నూతన సాంకేతిక పద్ధతుల వినియోగంలో ముందుందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ అటవీ శాఖ వినియోగిస్తున్న జీఐఎస్ ఎంఐఎస్ రిమోట్ సెన్సింగ్ విధానాన్ని పరిశీలించారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రత్యేక విభాగాన్ని అరణ్య భవన్‌లో నెలకొల్పేందుకు, అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌ను అందించేందుకు అనూప్ సింగ్ ప్రతిపాదించారు. అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా పీసీసీఎఫ్‌ను కోరారు.

అటవీ సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియ, కంపా నిధులతో చేపట్టిన పనుల వివరాలకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. వివిధ రకాలైనటు వంటి అటవీ రికార్డులు, నవీకరించే క్రమంలో రెవెన్యూ డిపార్టుమెంట్ సహకారంతో చేయాలని అనూప్ సింగ్ సూచించారు. ఇందుకోసం అవసరమైన చోట హై రిజల్యూషన్ శాటిలైట్ ఉపగ్రహ ఛాయా చిత్రాలను వాడతామని, క్షేత్ర స్థాయిలో కొలతలు, పట్టిక పుస్తకాలు ఉన్నచోట వాటిని అధునాతన సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి మ్యాపింగ్ చేసి జియో రిఫరెన్స్, గ్రామ పటాలతో సరిపోల్చుకుని నిర్ధారిస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం సర్వే ఆఫ్ ఇండియా, తెలంగాణ రిమోట్ సెన్సింగ్ సెంటర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్లతో కూడిన అధ్యయన బృందం సహకారంతో పనిచేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో పాల్గొన్న పీసీసీఎఫ్ (సోషల్ ఫారెస్ట్రీ) ఆర్ఎం డోబ్రియల్, పీసీసీఎఫ్ (కంపా) లోకేష్ జైస్వాల్, అదనపు పీసీసీఎఫ్ సిద్దానంద్ కుక్రేటీ, ఏకే సిన్హా, హైదరాబాద్ చీఫ్ కన్జర్వేటర్ ఎంజే అక్బర్, డిప్యూటీ కన్జర్వేటర్లు పీ శ్రీనివాస రావు, ఏ రామమూర్తి, ఐటీ, సర్వే విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణవ్యాప్తంగా వర్షాలు.. హైదరాబాద్ లో కుండపోత..

హైదరాబాద్ , నవంబర్ 19:వాయు గుండం కారణంతో తెలగాణవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. రాజధాని హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్ గూడ, మాదాపూర్, హైటెక్ సిటీ, అమీర్ పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో వర్షం పడుతోంది. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

మరోవైపు తెలంగాణలోని జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, రంగారెడ్డి తదితర జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులపాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులతో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని ఒకటిరెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

విద్యావేత్త చుక్కా రామయ్యను సన్మానించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్ , నవంబర్ 20:: ప్రముఖ విద్యావేత్త, జనగామ జిల్లా పాలకుర్తిలోని గూడురుకు చెందిన చుక్కా రామయ్యను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పాదాభివందనం చేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జనగామ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించిన చుక్కా రామయ్య నాడు హైదరాబాద్ సంస్థానంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. నిజాం నవాబ్, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లారన్నారు. జనగామలో ఉపాధ్యాయుడిగా చేరి, అనేక చోట్ల పని చేసిన ఆయన, నాగార్జునసాగర్ ఆవాస పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఉద్యోగ విరమణ చేశారన్నారు. అనంతరం ఐఐటీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం కోసం హైదరాబాద్‌కు వచ్చి నల్లకుంటలో ఆ కేంద్రాన్ని నడుపుతూ ఐఐటీ రామయ్యగా పేరు గడించారంటూ కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనతో దేశంలో, రాష్ట్రంలోని సమకాలీన పరిస్థితులు, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు.

గోవా ఫార్వర్డ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టీఎంసీలో చేరిక

పనాజీ, నవంబర్ 20:: గోవా అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టీఎంసీ)లో ఉత్తేజం నెలకొంది. గోవా ఫార్వర్డ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ ఖండోల్కర్ శనివారం టీఎంసీలో చేరారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే గోవా అసెంబ్లీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు రాబట్టి కాషాయ పార్టీకి గట్టి షాక్ ఇవ్వాలని ప్రణాళికలు రూపొందిస్తున్న టీఎంసీకి కిరణ్ ఖండోల్కర్ చేరిక ఊతమిస్తోంది.

ఈ పరిణామం టీఎంసీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. మరోవైపు గోవా పోరులో సత్తా చాటేందుకు స్వయంగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. దీదీ ఇటీవల గోవాలో పర్యటించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

రైల్వే ట్రాక్‌ల పేల్చివేత మావోయిస్టుల పనే: పోలీసులు

లాతెహర్, నవంబర్ 19:: జార్ఖండ్‌లో రైల్వే ట్రాక్‌ల పేల్చివేత మావోయిస్టుల పనేనని అక్కడి పోలీసులు తేల్చారు. ఈ అర్ధరాత్రి (తెల్లవారితే శనివారం) 12.30 గంటలకు ధన్‌బాద్ డివిజన్‌లోని ఆఇఓజ రైల్వేస్టేషన్-రిచుగుట్ట రైల్వేస్టేషన్‌ల మధ్య అప్ అండ్ డౌన్ రెండు రైల్వే ట్రాక్‌లను బాంబులు పెట్టి పేల్చారు. అయితే, ఈ ఘటన మావోయిస్టుల పనేనని ఆర్‌పీఎఫ్ సీనియర్ కమాండెంట్ హేమంత్ కుమార్ చెప్పారు.కాగా, ఆర్‌పీఎఫ్ పోలీసులు స్థానిక పోలీసులతో కలిసి దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పనులను పునరుద్ధరించారు. దాంతో ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్లు యథావిధిగా నడుస్తున్నాయి. సీపీఐ మావోయిస్టు అగ్రనేత ప్రశాంత్ బోస్ అలియాస్ కిషన్ దా, ఆయన సతీమణి శీలా మరాండి విడుదలకు డిమాండ్ చేస్తూ మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారని, అందులో భాగంగానే ఇవాళ రైల్వే ట్రాక్‌ను పేల్చివేశారని పోలీసులు తెలిపారు.

కిరాయి హంతకులతో.. భార్యను హత్య చేయించిన భర్త

న్యూఢిల్లీ, నవంబర్ 20: వివాహేతర సంబంధం గురించి తెలిసిన భార్యను భర్త హత్య చేయించాడు. కిరాయి హంతకులు ఆమెను కత్తితో 16 సార్లు పొడిచి చంపారు. దేశ రాజధాని ఢిల్లీలోని మాళవియా నగర్ ప్రాంతంలో గురువారం ఈ ఘటన జరిగింది. నవీన్ గులేరియా కుమారుడ్ని ఒక ఉద్యోగి గురువారం సాయంత్రం 4.30కు ఇంటి వద్ద దింపాడు. అయితే, ఆయన భార్య హత్యకు గురైనట్లు గ్రహించి నవీన్‌కు సమాచారం ఇచ్చాడు. వెంటనే ఇంటికి వచ్చిన అతడు రక్తం మడుగుల్లో ఉన్న భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు.

మహిళ హత్య గురించి పోలీసులకు సమాచారం అందగా ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. అనంతరం ఈ హత్యపై పోలీసులు దర్యాప్తు జరిపారు. ఇద్దరు వ్యక్తులు ఆ ఇంట్లోకి ప్రవేశించినట్లుగా సీసీటీవీలో కనిపించింది. అయితే ఇంటి నుంచి ముగ్గురు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో మహిళ భర్త నవీన్ మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా గోవింద్‌పురి ప్రాంతంలోని మహిళతో అతడికి వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. నవీన్ భార్య హత్య జరిగిన రోజు వారిద్దరు పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు కాల్ హిస్టరీ ద్వారా బయటపడింది.

మరోవైపు నవీన్ ద్విచక్ర వాహనంలో రూ. 50,000 నగదుతోపాటు మరో ఫోన్‌ను పోలీసులు గుర్తించారు. దాని ద్వారా కాంట్రాక్ట్ కిల్లర్లను అతడు సంప్రదించినట్లు తెలుసుకున్నారు. భార్య హత్య కోసం నవీన్ వారికి రూ. 5 లక్షలు సుపారీగా చెల్లించినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో అతడితోపాటు కాంట్రాక్ట్ కిల్లర్లు సోను, రాహుల్‌ను అరెస్ట్ చేశారు. హత్యకు వినియోగించిన కత్తిని వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు.

కాగా, మరో మహిళతో ఉన్న వివాహేతర సంబంధం గురించి తన భార్యకు నాలుగు నెలల కిందట తెలిసిందని నిందితుడు నవీన్ పోలీసులకు వెల్లడించాడు. ఆమె అనుమానించడంతో కిరాయి హంతకులతో భార్యను హత్య చేయించినట్లు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. కిరాయి హంతకులు ఆమెను 16-17 సార్లు కత్తితో పొడిచి చంపినట్లు పోస్ట్‌మార్టంలో తెలిసిందన్నారు.

కనీస మద్దతు ధరపై చట్టం చేయండి.. మోదీకి లేఖ రాసిన ఎంపీ వరుణ్ గాంధీ

అమరావతి, నవంబర్ 20: పంటలపై కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టాన్ని రూపొందించాలని బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఆయన ప్రధాని మోదీకి లేఖ రాశారు. రైతు పంటలకు సంబంధించిన ఇతర అంశాలను కూడా తక్షణమే డిసైడ్ చేయాలని తన లేఖలో కోరారు. రైతులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న మూడు సాగు చట్టాలను ప్రధాని మోదీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆందోళన చేపడుతున్న రైతులంతా తమ ఇండ్లకు వెళ్లాలంటే తక్షణమే ప్రభుత్వం చట్టాన్ని చేయాలని ఎంపీ వరుణ్ గాంధీ డిమాండ్ చేశారు. రైతు చట్టాల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని బీజేపీ ఎంపీ వరుణ్ గాంధీ ముందు నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఆందోళనలు చేస్తూ సుమారు 700 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబసభ్యులకు నష్టపరిహారంగా కోటి ఇవ్వాలని వరుణ్ గాంధీ డిమాండ్ చేశారు.

అన్నదాతల ఉద్యమంతో దిగొచ్చిన మోదీ సర్కార్: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్ , నవంబర్ 20:అన్నదాతల ఉద్యమంతో మోదీ సర్కార్ దిగొచ్చిందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. అద్భుతమైన చట్టాలు చేస్తే అడ్డుపుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూర్ఖంగా మాట్లాడాడని విమర్శించారు. ఇప్పుడు రైతులు ఎవరి మెడలు వంచారో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలోని టీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో ఎమ్మెల్యే వెంతకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతులను అరవింద్ ఉగ్రవాదులతో పోల్చాడన్నారు. రైతులతో పెట్టుకున్నవాళ్లు ఎవరూ బాగుపడలేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలుపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీఎం కేసీఆర్ ఒక శక్తి అని, మహాధర్నాతో కేంద్రం మెడలు వంచారని చెప్పారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర బీజేపీ నేతలు తమ వైఖరి చెప్పాలన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు కేంద్రం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ధాన్యం కొనుగోలుపై బీజేపీ, కాంగ్రెస్‌లకు దమ్ముంటే ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు.

బీజేపీ-అమరీందర్ సింగ్ దోస్తీపై క్లారిటీ!

చండీఘఢ్, నవంబర్ 20:: వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ, మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్ పార్టీల మధ్య పొత్తు ఖరారు కానుంది. వివాదాస్పద వ్యవసాయ చట్టాల రద్దుపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన చేసిన నేపథ్యంలో కెప్టెన్ అమరీందర్ సింగ్‌తో కాషాయ పార్టీ దోస్తీపై ఊహాగానాలు ఊపందుకున్నాయి.

సాగుచట్టాలు రద్దు చేస్తే బీజేపీతో పొత్తుకు సిద్ధమని కెప్టెన్ సింగ్ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు సాగు చట్టాల రద్దును స్వాగతిస్తూ కెప్టెన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు బీజేపీతో ఆయన కలిసి ప్రయాణించవచ్చనే దిశగా సంకేతాలు పంపాయి.

వ్యవసాయ చట్టాల రద్దుపై తాను ఏడాదిపైగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నానని, ఈ క్రమంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలతో అన్నదాతల వాణిని వినిపించానని కెప్టెన్ సింగ్ పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీతో తమ పార్టీ ఎన్నికలకు ముందు కూటమి ఏర్పాటు చేస్తుందని అమరీందర్ సింగ్ ఓ వార్తా చానెల్‌తో మాట్లాడుతూ చెప్పారు.

సినీనటి షాలూ చౌరాసియాపై దాడి కేసులో

బాబుపై మూడు కేసులు: సీపీ అంజనీ కుమార్

హైదరాబాద్ , నవంబర్ 20: సినీనటి షాలూ చౌరాసియాపై దాడి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సిని పరిశ్రమలో లైట్‌బాయ్‌గా పనిచేస్తున్న బాబును అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్.. నిందితుడు బాబును మీడియా ముందు హాజరుపరిచారు. ఘటనా స్థలంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో దర్యాప్తునకు ఎక్కువ సమయం పట్టిందని చెప్పారు.నిందితుడిది మహబూబ్‌నగర్ జిల్లా కుల్కచర్ల అని, ప్రస్తుతం అతడు యూసుఫ్‌గూడలోని కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్నాడని తెలిపారు. బాబు గదిలో బౌరాసియా ఐఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అతనిపై గతంలో విజయవాడ, బంజారాహిల్స్, గోల్కొండ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని చెప్పారు. గోల్కొండ పీస్‌లో నమోదైన కేసులో చంచల్‌గూడ జైలుకు వెళ్లొచ్చాడని తెలిపారు.

సైన్యధామ్ నిర్మిస్తాం : రక్షణ మంత్రి రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, నవంబర్ 20: భారత్‌లో శాంతిని అస్థిరం చేసి అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోందని, కానీ ఆ దేశానికి ఎప్పుడూ గట్టిగా జవాబు ఇస్తూనే ఉన్నామని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇవాళ ఆయన పిత్తోర్‌ఘడ్‌లో మాట్లాడుతూ.. భారత్ ఇప్పుడో కొత్త, శక్తివంతమైన దేశంగా తయారైందన్నారు. నవంబర్ 18వ తేదీన రీజాంగ్ లాకు వెళ్లానని, కుమావన్ బెటాలియన్‌కు చెందిన 124 మంది జవాన్లు అక్కడ అద్భుతమ చేశారని, వాళు చేసింది ఎన్నటికీ మరిచిపోలేమన్నారు. అక్కడ జరిగిన పోరులో 114 మంది జవాన్లు అమరులయ్యారని, కానీ వాళ్లు సుమారు 1200 మంది చైనా సైనికుల్ని చంపేసినట్లు రక్షణమంత్రి రాజ్‌నాథ్ వెల్లడించారు.

డీజీపీలు, ఐజీల సదస్సుకు ప్రధాని రావొద్దు: ప్రియాంకాగాంధీ

లక్నో, నవంబర్ 20:: ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో జరిగే డీజీపీలు, ఐజీల సదస్సుకు ప్రధాని నరేంద్రమోదీ హాజరుకావొద్దని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ (ఖతీతిఎజీనినిజీ ఉజీనిటప్పతి) వాద్రా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆమె.. ఇదే విషయమై తాను ప్రధాని మోదీకి లేఖ కూడా రాశానని చెప్పారు. రైతుల విషయంలో ప్రధాని నిజంగా ఆందోళన చెందుతున్నట్లయితే.. లఖింపూర్ ఖేరీలో రైతులను కారుతో తొక్కించిన నిందితుడికి తండ్రి అయిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్ మిశ్రాతో వేదికను పంచుకోవద్దని అన్నారు.

లఖింపూర్ ఖేరీలో మరణించిన రైతుల కుటుంబాలు తమకు న్యాయం జరుగాలని కోరుకుంటున్నాయని, కానీ నిందితుడి తండ్రి అజయ్ మిశ్రా ఇంకా కేంద్రమంత్రిగా కొనసాగుతుంటే న్యాయం ఎలా జరుగుతుందని ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. అదేవిధంగా ప్రధాని మోదీకి రైతులపట్ల ఏమాత్రం కనికరం ఉన్నా.. ఆందోళనలో పాల్గొన్న వారిపై కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. మృతుల కుటుంబీకులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కేంద్రంపై మండిపడ్డ మాజీ ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 20: కేబినెట్ ఆమోదం లేకుండాను వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిందంబరం మండిపడ్డారు. నిన్న ప్రధాని నరేంద్ర మోదీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం రద్దు చేస్తామన్నారు. ఈ క్రమంలో చిందంబరం స్పందించారు. హోంమంత్రి, రక్షణ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాపై ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు.

ప్రధాని సాహసోపేతమైన చర్య తీసుకున్నారని హోంమంత్రి ప్రసంశించారని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఈ నిర్ణయం తీసుకున్నారని రక్షణ మంత్రి అన్నారని, ప్రధానికి రైతుల పట్ల అపారమైన శ్రద్ధ ఉందని బీజేపీ అధ్యక్షుడు అన్నారన్నారు. గడిచిన 15 నెలల్లో ఈ నేతలంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు. మంత్రివర్గ సమావేశం లేకుండానే ప్రధాని ఈ ప్రకటన చేసిన ఈ విషయాన్ని మీరు గుర్తించారా? అంటూ చిందంబరం ప్రశ్నించారు. కేబినెట్ ఆమోదం లేకుండా చట్టాలను రూపొందించడం బీజేపీ హయాంలోనే సాధ్యమన్నారు.

ఇండోర్‌కు అయిదోసారి.. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందజేసిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 20:దేశంలో స్వచ్ఛ నగరంగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు తొలి ర్యాంక్ దక్కింది. ఆ నగరానికి మొదటి ర్యాంక్ దక్కడం ఇది అయిదోసారి.

ఈ నేపథ్యంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇవాళ ఆ నగరానికి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును ప్రదానం చేశారు. స్వచ్ఛ నగరాల్లో గుజరాత్‌లోని సూరత్, ఏపీలోని విజయవాడలు రెండు, మూడవ స్థానాల్లో నిలిచాయి.

ఆ అవార్డులను కూడా రాష్ట్రపతి వారికి అందజేశారు. క్లీనెస్ట్ సిటీ అవార్డులను కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ వెల్లడించింది. క్లీనెస్ట్ గంగా టౌన్‌గా వారణాసికి అవార్డు దక్కింది. అతి పరిశుభ్రమైన రాష్ట్రంగా చత్తీస్‌ఘడ్ నిలిచింది. విజేతలందరికీ రామ్‌నాథ్ కోవింద్ ఇవాళ పురస్కారాలను అందజేశారు.

చరిత్రలో నేటినిజం

తం॥ శ్రామిక - కార్మిక నేతగ
మిత్రుగ - శ్రేయోకులకెల్ల మేలొనరింపన్
కష్టముల దూరుంగ గలుగు
"దత్తా సామంత" నెరుకు దష్టింపుడు చుచున్ !!

(నవంబర్ 21 కార్మిక నేత దత్తా సామంత జయంతి...)

-రాధశ్రీ

సెల్: 9494481210

NGO'S NETWORK సౌజన్యంతో

మేడిది సుబ్బయ్య ట్రస్ట్

శ్రీమతి ఇందిర వెల్ది రాసిన, ఇంద్రధనుస్సు (కవిత్వం) ఆనందలోకం (కథల సంపుటి) ఆవిష్కరణ మరియు సాహిత్యం / కళా / సేవా రంగాల పురస్కార, సత్కారాలు

కార్యక్రమం

మేడిది వేంకటేశ్వర రావు
వ్యవస్థాపక అధ్యక్షులు మేడిది సుబ్బయ్య ట్రస్ట్

ఇందిర వెల్ది (కవయిత్రి)

సూత్రధారులు
గౌ॥ కళారత్న చిక్కిరిష్ణ
ప్రముఖ కవి, విమర్శకులు, సీనియర్ జర్నలిస్ట్
సినీ గేయ రచయిత, జాతీయ కార్యదర్శి ఎన్జీవోస్ నెట్‌వర్క్

ముఖ్యఅతిథి / పుస్తకావిష్కర్త
గౌ॥ గోరటి వెంకన్న
సుప్రసిద్ధ కవి, వాగ్గేయకారులు, MLC, సినీగేయ రచయిత

విశిష్ట అతిథి / పుస్తకావిష్కర్త
గౌ॥ జేమన్‌లాల్ లవడియా IRS
ఇన్‌కంటాక్స్ అడిషనల్ కమిషనర్

గౌరవ అతిథి
గౌ॥డా॥ లయన్ ఎ. విజయకుమార్
వైద్యుడు అరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్
జాతీయ అధ్యక్షులు, ఎన్జీవోస్ నెట్‌వర్క్

ప్రత్యేక అతిథి
గౌ॥ ఎస్. హరినాథ్
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్

మాన్య అతిథి
గౌ॥ కె.యం. రాధాకిష్టన్
ప్రముఖ సినీసంగీత దర్శకులు

సమీక్షకులు
గౌ॥ డా॥ వాకిత్యరం శంకర్
ప్రముఖ కవి, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం

గౌరవ అతిథి
గౌ॥ డా. పి. విజయలక్ష్మి పండిట్
ప్రసిద్ధ కవయిత్రి, సాహితీవేత్త, అవధానరత్న, అధ్యక్షులు, విశ్వవిఖ్యాత గజల్ ఫౌండేషన్

ఆత్మీయ అతిథి
గౌ. డా॥ డి. లక్ష్మణ్
ఉపాధ్యక్షులు, ఎన్జీవోస్ నెట్‌వర్క్

ఆత్మీయ అతిథి
గౌ॥ కొండవీటి జయప్రసాద్
యం.డి. మెట్రో ఛానల్

ఆత్మీయ అతిథి
గౌ॥ బైసా దేవారాస్
ఎడిటర్, నేటినిజం దినపత్రిక

వ్యవస్థ సమీక్షకులు
గౌ॥ జిల్లి విద్యాధరరావు
సహజకవి, అధ్యక్షులు విమలా సాహితీ వేదిక

తేదీ: 21.11.2021 సా॥6.00 గం॥లకు / వేదిక: సుందరయ్య విజ్ఞాన వేదికదొడ్డి కొమురయ్య హాల్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

దూరదర్శిని మాధ్యమంగా క్షణక్షణం విశ్వదర్శనం

(21 నవంబర్ "ప్రపంచ టెలివిజన్ దినం" సందర్భంగా)

విశ్వ మానవాళికి సంబంధించిన గత సాంప్రదాయాలను, వర్తమాన పోకడలను మరియు భవిష్యత్ నవ్య (అ)నాగరిక జీవనసరళిని స్పష్టతతో కళ్లకు కట్టినట్లు చూపగల ఆధునిక శాస్త్రసాంకేతిక దృశ్య శ్రవణ విప్లవ ఫలితమే దూరదర్శని లేదా టెలివిజన్ లేదా టివీ అనబడే ఎలక్ట్రానిక్స్ ఉపకరణ ఆవిష్కరణ. 1927లో 21 ఏండ్ల 'ఫిలో టేయిలర్ ఫార్న్సవర్థ్' అనే యువకుడు మె?దటి ఎలక్ట్రానిక్ టీవీని కనుగొన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా 90 శాతం గృహాలకు టివీల సౌకర్యం ఉందని అంచనా. 2017లో 1.63 మిలియన్ల టివీలు ఉండగా, 2023 వరకు వాటి సంఖ్య 1.74 మిలియన్లకు చేరవచ్చని ఊహిస్తున్నారు. ప్రతి ఇంటి డ్రాయింగ్ రూంలో టివీ మరియు చేతిలో చరవాణి స్మార్ట్ వైకుంఠం కనీస అవసరం అయినాయి. ఇవి మన జీవితాల్లో అనూహ్య వాంఛనీయ మరియు అవాంఛనీయ పోకడలకు దారి తీస్తున్నాయి. ఒకప్పుడు ధనిక వర్గం స్వంతమనుకున్న ఈ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు నేడు అతి సామాన్యుడికి అందుబాటులోకి రావడం ఒక మంచి పరిణామమనే చెప్పాలి. రేడియో ప్రాచుర్యాన్ని తగ్గించిన టెలివిజన్‌తో అనేక ప్రయోజనాలు మరియు దుష్ప్రభావాలు చోటు చేసుకుంటున్నాయి. బ్రిటన్‌లో సగటున ఒక్కొక్కరు రోజుకు కనీసం 4 గంటలు టివీ చూస్తుంటారని తేలింది. యూకే జనాభాను మించి టివీల సంఖ్య అధికంగా ఉండటం విశేషంగా చెప్పవచ్చు.

బహుముఖీన సమాజాభివృద్ధిలో టెలివిజన్ పాత్ర అనన్యసామాన్యం. ప్రపంచవ్యాప్తంగా సమాచారాన్ని క్షణాల్లో మన ఇంటికి చేర్చగల ఆధునిక ఉపకరణమే టెలివిజన్. మానవ జీవితంలోని అన్ని పార్శ్వాలను స్పృశించగల టెలివిజన్ చూడకుండా నేడు గంటైనా గడవడం లేదు. స్మార్ట్ ఫోన్‌లో ఎక్కడి నుంచైనా లైవ్‌లో టీవీలు వీక్షించడం అనేది నేటి యువతకు సాధారణ అలవాటుగా మారింది. మానవాళి మేధో సంపత్తి విస్తృతి, సమాచార వితరణ, విద్యాంశాలు, అంతర్జాతీయ అవగాహనలు, పర్యాటక స్థలాలు, విపత్తు మరియు వాతావరణ హెచ్చరికలు, ఆరోగ్య సంరక్షణలు, అభిప్రాయ వినిమయాలు, వినోద కార్యక్రమాలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ పథకాల వివరణలు, విశ్వవిషయ దర్శనాలు, సంఘటనల దృశ్యమాల లాంటి అనేక ఉపయోగాలను టివీ కలిగి ఉంది. దృశ్య శ్రవణ మాధ్యమ వేదికగా టివి మన జీవితాలతో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంది. విజ్ఞాన, వినోద, క్రీడ, లోక పోకడలు, సంస్కృతీ సంప్రదాయాలు, రాజకీయ, ప్రేరణాత్మక ప్రసంగాలు, సామాజిక, విషయ పరిజ్ఞానం, వార్తలు, అపోహలు, విజ్ఞాన వితరణ, ప్రపంచీకరణ, విశ్వశాంతి స్థాపనకు, విభేధాల పరిష్కారాలు, జ్ఞాన వినిమయం, పరిశోధనాత్మక, సాధికారక, రుజువులు అవసరంలేని అన్ని అంశాలలో టివీ ప్రసారాలు ముందుంటాయి. విశ్వ మానవాళితో టెలివిజన్ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఐరాస 1996 నుండి ప్రతియేటా 21 నవంబర్ రోజున "ప్రపంచ దూరదర్శన్ దినం" జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

అంతర్జాల సదుపాయంతో స్మార్ట్ ఫోన్ వినియోగం తోడైన వేళ టెలివిజన్ పాత్ర పునర్ నిర్వచించబడింది. టెలివిజన్ అనే ఉపకరణం మానవాళికి ఉత్తమ వరంగా, మరో కోణంలో శాపంగా మారుతున్న అనుభవాలు మనకు కలుగుతున్నాయి. విచ్చలవిడి పోకడలు, హింసాత్మక దృశ్యాలు, వినియోగదారుల అనవసర ఆకర్షణలు, ప్రవర్తనలో విపరీత మార్పులు, సోమరితనం పెరగడం, నేర ప్రవృత్తి పెరగడం, విచిత్ర వేషధారణలు, చదవలేక పోవడం, వ్రాయలేక పోవడం, విష సంస్కృతులు, అశ్లీలతను వెదజల్లడం, అభ్యంతరకర భాషా ప్రయోగం,రాత్రులు నిద్రలేమి, చానెల్స్ వ్యాపార ధోరణి తీసుకోవడం, టిఆర్‌పీ రేట్ల ముసుగులో యాజమాన్యాలు నైతికత గీత దాటడాలు, చెడును ప్రేరేపించడాలు, లైంగిక అత్యాచారాలు, నవ్యత పేరుతో అనాగరిక చేష్టలు, వినోదం పేరుతో అసహ్యకర ఆటపాటలు, టివీ వీక్షణ దురలవాట్లు, ఉద్రేకాలు, మానసిక ఒత్తిడిలు, కంటి జబ్బులు, అనారోగ్యాలు, విద్యను వదిలి వెర్రి వినోదాల వెంట పడడాలు లాంటి అవలక్షణాలతో యువత చెడుపోకడలు భవిష్యత్తును ప్రమాదకరంగా మార్చుతున్నాయి. ఇలాంటి దుష్ప్రభావాలకు దారి తీస్తున్న టెలివిజన్‌ను 'ఇడీయట్స్ బాక్స్'గా పిలవడం కొన్ని సందర్భాలలో సందర్భోచితంగానే తోస్తున్నది.

టివీలను మేధో వికాసానికి మరియు విషయ పరిజ్ఞానానికి తెలివిగా వాడుకుంటూ, అవి ప్రచారం చేసే కార్యక్రమాలను విశ్లేషణ చేసుకుంటూ, మంచిని గ్రహించి చెడును త్యజించడం బాధ్యతగల పౌరుల కనీస కర్తవ్యంగా గుర్తించాలి. నేటి టివీలు ఓటిటి వేదికలుగా మారి అనంత వినోదాలను పంచడానికి సిద్ధంగా ఉన్నది. సామాజిక మాధ్యమాలలో అత్యంత ప్రభావితం చేయగల సామర్థ్యంగల టెలివిజన్ వీక్షణను తెలివిగా చేసుకుంటూ, తెలివిని పెంచుకోవడం నేటి యువత కర్తవ్యం. టెలివిజన్ ఎలక్ట్రానిక్ ఉపకరణం ఇడియట్స్ బాక్స్ కాదని, నాలెడ్జ్ సోర్స్ బాక్స్ అని రుజువు చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో మాట్లాడిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 20:రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిస్థితిపై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడారు. కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని శ్రీ మోదీ హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిస్థితిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏఎబతీజీజీని గారి తో మాట్లాడడం జరిగింది. కేంద్రం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చాను. ఈ సమయంలో అందరూ సురక్షితంగా, భద్రంగా ఉండాలని నేను ప్రార్థిస్తున్నాను.

సేవా రంగానికి పరపతి లంకెతో పెట్టుబడి రాయితీ ప్రత్యేక పథకాన్ని ప్రారంభించిన కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రి నారాయణ్ రాణె

న్యూఢిల్లీ, నవంబర్ 20:ఎంఎస్ఎంఇ ఈశాన్య ప్రాంత సమావేశంలో సేవారంగానికి పరపతి లంకెతో పెట్టుబడి రాయితీ (రాజూవఇతిజీజీశ్రీ అతీవటతిబి ఒతినినివట అజీజూతిబిజీజీశ్రీ రాబీఎబతిటఎ రాఇష్ట్రవఎవ –రాఅఒఅూరా) ప్రత్యేక పథకాన్ని కేంద్ర ఎంఎస్ఎంఇ మంత్రి నారాయణ్ రాణె శుక్రవారం గువాహతిలో ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. సేవారంగంలో సాంకేతికకు సంబంధించిన అవసరాలను నెరవేర్చేందుకు ఈ పథకం ఉపయోగపడడమే కాక ప్లాంట్ ఉ యంత్రాలను, సర్వీస్ పరికరాలను వ్యవస్థాగత రుణం ద్వారా పొందిన ఎస్ సి, ఎస్‌టి ఎంఎస్ఇలకు 25% పెట్టుబడి రాయితీ కల్పిస్తారు. ఇందులో సాంకేతికత ఆధునికీకరణపై నిర్దిష్ట రంగమంటూ నిబంధనలు ఉండవు.

ఈశాన్య ప్రాంతానికి చెందిన ఎస్‌సి/ ఎస్‌టి వాణిజ్యవేత్తలను సత్కరిస్తూ, ఉ పాధి కోసం నిరీక్షించేవారిగా కాక ఉపాధికల్పించే వ్యాపారవేత్తలుగా యువత తయారు కావాలని రాణె విజ్ఞప్తి చేశారు. వారు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా అయ్యే ప్రయాణంలో ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ సాధ్యమైనంతగా తోడ్పడుతుంని యువతకు రాణె హామీ ఇచ్చారు. ఎంఎస్ఎంఇ రంగ కలుపుకుపోయే వృద్ధి అనేది ఈశాన్య ప్రాంత తోడ్పాటుతోనే పూర్తవుతుందని ఉద్ఘాటించారు. ముఖ్యంగా, సమాజంలోని అణగారిన వర్గాల కోసం భా రత ప్రభుత్వ అనుకూల విధానాలు, ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ అమలు చేసే భిన్న పథకాలు/ కార్యక్రమాలు, ఈ ప్రాంతం తన పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు తోడ్పడుతున్నాయని చెప్పారు.

ఎన్ఎస్ఐసి శిక్షణా కేంద్రం, గువాహతి నుంచి విజయవంతంగా విద్య పూర్తి చేసుకున్న ట్రైనీలకు సర్టిఫికెట్లను అందించడమే కాక, ఎంఎస్ఎంఇ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఎస్‌సి, ఎస్‌టి వాణిజ్యవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్ళను సందర్శించారు. ఇటువంటి కార్యకలాపాలు, ఎంఎస్ఎంఇ వ్యాపారవేత్తలకు, ముఖ్యంగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తలు తమ నైపుణ్యాలను/ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు అవకాశాన్ని కల్పించడమే కాక వృద్ధికి నూతన మార్గాలను సృష్టించి, స్వయం సమృద్ధం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

చంద్రబాబును తిట్టడం బాధగా ఉంది: టీ. కాంగ్రెస్ ఎమ్మెల్యే

అమరావతి, నవంబర్ 20:ఏపీలో అసెంబ్లీలో టీడీపీ అధినేత చంద్రబాబుకు జరిగిన అవమానంపై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పందించారు. చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటలు సరి కాదన్నారు. కొడాలి నాని మాటలకు చప్పట్లు కొట్టొచ్చు కానీ అది మంచిది కాదన్నారు. కొడాలి నాని మాటలు మార్చుకుంటే బెటర్. ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచినప్పుడు నాని ఎక్కడ ఉన్నాడు. కౌరవ సభలో ద్రౌపదికి జరిగిన అన్యాయమే బాబుకు జరిగిందన్నారు. కొడాలి నాని మాటలు మార్చుకుంటే మంచిదని చురకలంటించారు.

రోజా కూడా ఎక్కువ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో ఎత్తు పల్లాలు కామన్ అన్న జగ్గారెడ్డి.. మీడియాలో మాట్లాడేటప్పుడు వ్యక్తిగత దూషణలు సరి కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు ప్రాంతాల నాయకులు కలిసి పని చేసే వాళ్ళం అని గుర్తు చేశారు. ప్రతిపక్షం సమస్యలు లేవనెత్తిన.. హుందా తనంతో పని చేశారన్నారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబుని ఓ మాట అంటే? రికార్డ్ నుండి తొలగించారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. జగన్ సమక్షంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు చంద్రబాబు మీద విమర్శలు చేయడం చేశానని చెప్పారు.

మా గొంతు కెసిఆర్ నొక్కేస్తూ ఉన్నా.. వ్యక్తిగత దూషణలు చేయడం లేదన్నారు. బాబు సీఎంగా ఉన్నప్పుడు ..ఏపీలో దూషణలు కూడా చూడలేదన్నారు. చంద్రబాబు కన్నీరు పెట్టుకోవడం చాలా మంది నాయకులకు ఇబ్బందిగానే అనిపించిందన్నారు. రాజకీయ కుట్రలు? కుతంత్రాలు ఉంటాయన్నారు. కానీ చంద్రబాబుకి వయసు రీత్యా అయినా..గౌరవం ఇవ్వాల్సిందన్నారు. వ్యక్తిగత దూషణలు మంచిది కాదని సూచించారు. అదే మాట జగన్ కానీ.. నాని గానీ అంటే ఎలా ఉంటుందో ఆలోచన చేయలన్నారు. స్పీకర్ కుర్చీ సీఎం ఇచ్చినా? ప్రతిపక్ష నాయకుడి కుటుంబంపై దూషణలు చేస్తుంటే చూస్తూ ఉన్నాడని మండిపడ్డారు. స్పీకర్ గా తమ్మినేని అన్ ఫిట్ అని వ్యాఖ్యానించారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని పార్టీకి సంబందం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు తిట్టేటప్పుడు? జగన్ నవ్వు దేనికి సంకేతం అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బాబునీ గెలిపిస్తే? నీ పరిస్థితి ఎంటి జగన్ అని అడిగారు. చంద్రబాబు తనను గుర్తు పట్టే పరిచయం కూడా లేదన్న జగ్గారెడ్డి? ఓ సీనియర్ నాయకుడికి అలా అవమానించడం సరికాదన్నారు. జగన్ పాలన ఇలాగే కొనసాగిస్తే.. రివర్స్ అవుతుందని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం లేని పాలన అనిపిస్తుందన్నారు. అసెంబ్లీ హాల్ లెక్క లేదు? గొర్రెను కభేళాలకు పంపినట్టు ఉందని వ్యాఖ్యానించారు. వైసీపీ నేతల ప్రవర్తన సమాజానికి తప్పుడు సంకేతం పంపారన్నారు. రాజకీయంగా టార్గెట్ చేశారని కాదు..ఫ్యామిలీని తిట్టారని చంద్రబాబు ఏడ్చారని అభిప్రాయపడ్డారు. ఏడుపు అపుకునే ప్రయత్నం చేసినా.. ఆగలేదన్నారు. కుటుంబ సభ్యులపై విమర్శలు వస్తే? ఎవరు కంట్రోల్ చేసుకోలేరన్నారు. టిడిపి వాళ్ళు కూడా మీ కుటుంబం నీ అంటే ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఏపీతో తనకు కూడా అనుబందం ఉంది కాబట్టి మాట్లాడుతున్నాని జగ్గారెడ్డి చెప్పారు. ఆంధ్రా రాజకీయం ప్రశాంతంగా జరిగేలా జగన్ చొరవ తీసుకోవాలన్నారు. పగలు..ప్రతీకారం వరకు వెళ్ళకుండని సూచించారు. చంద్రబాబుని అలా తిట్టడం వ్యక్తిగతంగా తనకు చాలా బాద అనిపించిందని చెప్పారు.

నా మీద ఏదైనా మాట్లాడితే? ఇప్పుడు మర్యాదగా మాట్లాడుతున్నా అని అన్నారు. మీరు తేడాగా స్పందిస్తే? మా అందరి గురించి నాకు తెలుసన్నారు. బీజేపీ కూడా వ్యక్తి గత దూషణల రాజకీయం మొదలుపెట్టింది. కాంగ్రెస్ లో అలాంటి కల్చర్ లేదు. అవతలి వాడు మమ్మల్ని టెంప్ట్ చేస్తేనే అంటామని అన్నారు. కానీ మేము ఎవరిని కావాలని వ్యక్తిగత దూషణలు చేయలేదన్నారు. కెసిఆర్ మమ్మల్ని సన్నాసి అంటే..మేము అంటాం, కానీ?మేము అలా అనం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

ఆయుష్ -64 డిమాండ్‌ను తట్టుకోవడం ఇక సులభం.

న్యూఢిల్లీ, నవంబర్ 20:సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రిసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (సిసిఆర్ ఎఎస్) ఆయుష్ -64 సాంకేతిక పరిజ్ఞానాన్ని 46 కంపెనీలకు బదలీ చేసింది. ఇది స్వల్ప, లక్షణాలు కనిపించని అలాగే స్వల్ప, ఒకమాదిరి కోవిడ్ -19 కేసులలో చికిత్సకు ఇది సమర్ధ ఔషధంగా పనికి వస్తుంది.

ఇంతకు ముందు ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన తయారీ యూనిట్ అయిన ఐఎంపిసిఎల్ తోపాటుకేవలం 7 కంపెనీలకు దీని తయారీకి లైసెన్సు ఉండేది. దీనిని తొలుత మలేరియా చికిత్సలో ఉ పయోగించేవారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కోవిడ్ కు చికిత్సలో ఇది సమర్ధంగా పనిచేస్తున్నట్లు తేలడంతో 39 కొత్త కంపెనీలకు దీని తయారీకి సంబంధించి లైసెన్సులు మంజూరు చేయడం జరిగింది. వాటికి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా బదిలీ చేశారు.

ఆయుష్ -64 ను సిసిఆర్ ఎఎస్ అభివృద్ధి చేసింది. ఆయుర్వేద పరిశోధనలో ఇది ప్రముఖ సంస్థ. ఇది ఆయుష్ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది మలేరియా చికిత్సకు 1980లో ఈ ఔషధాన్ని అభివృద్ధి చేసింది.2020 మార్చిలో తొలిదశ కోవిడ్ సమయంలో జరిపిన శాస్త్రీయ అధ్యయనాలలో ఈ ఔషధం లక్షణాలు కనిపించని, స్వల్ప, ఒకమాదిరి కోవిడ్ -19 చికిత్సలో ఇది సమర్ధంగా ఉపయోగపడుతున్నట్టు గుర్తించారు. వైరస్‌లపై పోరాడే లక్షణాలను ఇది కలిగిఉంది., శరీర రోగనిరోధక శక్తి పెంపొందించడానికి, జ్వరం తగ్గించడానికి, రోగులు త్వరగా కోలుకోవడానికి ఉ పయోపడుతుంది.

కోవిడ్ తొలి దశ సందర్భంగా , ఆయుష్ మంత్రిత్వశాఖ,కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ , ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సిఎస్ ఐఆర్) లు క్లినికల్ పరిశోధనలు నిర్వహించాయి. ఇందులో ఆయుష్ -64 కోవిడ్ పేషెంట్లకు ఉపయుక్తమైన ఔషధంగా తేలింది. ఇప్పటివరకు దీనిపై 8 క్లినికల్ అధ్యయనాలు జరిగాయి. ఇంట్లో క్వారంటైన్ లో ఉన్న 63 వేల మంది పేషెంట్లకు దీనిని వాడి చూశారు. ఈ పరీక్షలలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ 8 క్లినికల్ ట్రయల్స్‌లో 5 ర్యాండమ్ పరీక్షలు, రెండు సింగిల్ స్టడీస్ ఉన్నాయి. ఈ అధ్యయనంలో వారికి కేవలం ఆయుష్ -64 మాత్రమే ఇచ్చారు.

కోవిడ్ తొలి దశ ప్రారంభానికి ముందు ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన తయారీ యూనిట్ అయిన ఐఎంపిసిఎల్ తో సహా ఏడు కంపెనీలు ఆయుష్ -64 తయారు చేస్తుండేవి. అయితే ప్రస్తుతం 39 కంపెనీలకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీతో ఆయుష్ -64 తయారు చేసే సంస్థల సంఖ్య 46 కు పెరుగుతుంది.

సిసిఆర్ ఎ ఎస్ తీసుకున్న ఈ చర్యవల్ల ఆయుష్ 64 ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. దీనితో ఈ ఔషధానికి ఉన్న డిమాండ్ ను ఎదుర్కోవడానికి వీలు కలుగుతుంది. ఇప్పటివరకు ఈ ఔషధం వల్ల దుష్ప్రభావాలు ఏవీ రిపోర్ట్ కాలేదు. అయితే వైద్యుల సు సంప్రదించిన అనంతరం మాత్రమే దీనిని వాడాల్సిందిగా నిపుణులు సూచిస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో 'రాష్ట్ర రక్షా సంపర్పణ్ పర్వ్'లో పాల్గొన్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 20: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో నిర్వహించిన 'రాష్ట్ర రక్షా సంపర్పణ్ పర్వ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఝాన్సీ కోట ప్రాంగణంలో ఘనంగా సాగిన ఈ వేడుకల సందర్భంగా రక్షణశాఖకు సంబంధించిన అనేక వినూత్న కార్యకలాపాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. వీటిలో 'ఎన్‌సీసీ పూర్వ విద్యార్థుల సంఘం' ఒకటి కాగా, ప్రధానమంత్రి అందులో తొలి సభ్యులుగా నమోదయ్యారు. అలాగే ఎన్‌సీసీ కేడెట్ల కోసం 'నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ సిమ్యులేషన్ ట్రైనింగ్'; జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమరవీరులకు నివాళి అర్పించే 'కియోస్క్'; భారత నావికాదళ నౌకల కోసం డీఆర్‌డీవో రూపొందించి–తయారుచేసిన అత్యాధునిక ఎలక్ట్రానిక్ యుద్ధ కవచం 'శక్తి'; తేలికపాటి యుద్ధ హెలికాప్టర్–డ్రోన్లు తదితరాలను ప్రధాని ప్రారంభించారు. అంతేకాకుండా ఉత్తరప్రదేశ్ రక్షణ పారిశ్రామిక కారిడార్ పరిధిలోని ఝాన్సీ విభాగంలో రూ.400 కోట్ల 'భారత్ డైనమిక్స్ లిమిటెడ్' ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఝాన్సీలోని గరౌతాలో రూ. 3000 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించే 600 మెగావాట్ల అల్ట్రామెగా సౌరశక్తి పార్కు నిర్మాణానికి కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది చౌక విద్యుత్తును అందించడమే కాకుండ గ్రిడ్ స్థిరత్వం సాధనలో దోహదపడుతుంది. ఝాన్సీలో 'అటల్ ఏక్తా పార్కు'ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు మీదుగా రూ.11 కోట్లతో దాదాపు 40,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ పార్కు నిర్మితమైంది. ఇందులో గ్రంథాలయంతోపాటు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం కూడా ఉంది. 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రముఖ శిల్పి శ్రీ రామ్ సుతార్ ఈ విగ్రహాన్ని రూపొందించారు.

ఈ కార్యక్రమాలకు హాజరైనవారిని ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తూ–శౌర్యపరాక్రమాలకు ప్రతిరూపమైన రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా నేడు ఝాన్సీ నగరం స్వాతంత్ర్య పోరాటానికి చెందిన ఘనమైన అమృత మహోత్సవాలకు ప్రత్యక్షసాక్షిగా ఉన్నదని అభివర్ణించారు. ఈ గడ్డమీద నేడు బలమైన, శక్తిమంతమైన సరికొత్త భారతదేం రూపుదిద్దుకుంటున్నదని చెప్పారు. రాణీ లక్ష్మీబాయి జన్మస్థలమైన కాశీ నగరం నుంచి తాను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించడంపై తానెంతో గర్విస్తున్నానని ప్రధానమంత్రి ప్రకటించారు. గురు నానక్ దేవ్ జయంతి ప్రకాష్ పరబ్, కార్తీక పౌర్ణమి, దేవ దీపావళి పర్వదినాల సందర్భంగా ప్రధానమంత్రి ప్రజలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. సాహసం, త్యాగాల చరిత్రలో తమవంతు పాత్ర పోషించిన అనేకమంది వీరులు, వీరనారులకు ప్రధాని నివాళి అర్పించారు. "రానీ లక్ష్మీబాయికి అనుంగు స్నేహితురాలైన వీరంగన ఝుల్కారీ బాయి ధైర్యసాహసాలు, యుద్ధ పరాక్రమానికీ ఈ నేల ప్రత్యక్ష సాక్షి... 1857నాటి స్వాతంత్ర్య పోరాటంలో అమరత్వం పొందిన ఆ వీరవనిత పాదాలకు శిరసాభివందనం చేస్తున్నాను. ఈ గడ్డపై జన్మించి భారతదేశం గర్వపడేలా భారతీయ పరాక్రమం, సంస్కృతి సంబంధిత చిరస్మరణీయ గాథలకు స్ఫూర్తిదాతలైన చందేలాలు–బుందేలాలకూ నమస్కరిస్తున్నాను! మాతృభూమి పరిరక్షణలో ఆత్మత్యాగాలతో త్యాగానికే ప్రతీకలుగా నిలిచిన సాహసులు అల్లా–ఉదల్స్, వారికి ఆలవాలమైన బుందేల్‌ఖండ్ ప్రతిష్టకు నేను నమస్కరిస్తున్నాను" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంగా ఝాన్సీ వాస్తవ్యుడైన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను ప్రధానమంత్రి స్మరించుకున్నారు. క్రీడా నైపుణ్యానికి గుర్తింపుగా ప్రదానం చేసే అత్యున్నత పురస్కారానికి ఆయన పేరు పెట్టడాన్ని గుర్తుచేశారు.

నేడు ఒకవైపు మన బలగాల శక్తి పెరుగుతోంది, మరోవైపు భవిష్యత్తులో దేశరక్షణకు సమర్థులైన యువత కోసం రంగం సిద్ధం చేయబడుతోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ప్రారంభమవుతున్న 100 సైనిక్ స్కూళ్లు రానున్న కాలంలో దేశ భవిష్యత్తును శక్తిమంతమైన చేతుల్లో పెట్టడానికి కృషిచేస్తాయన్నారు. సైనిక్ స్కూళ్లలో బాలికల ప్రవేశాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ మేరకు 33 సైనిక పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచే బాలికల ప్రవేశం మొదలైందని తెలిపారు. దేశ రక్షణ–భద్రత, అభివృద్ధి బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకోగల రాణి లక్ష్మీబాయి వంటి భరతమాత పుత్రికలు కూడా ఈ సైనిక పాఠశాలల నుంచి ఆవిర్భవిస్తారని పేర్కొన్నారు. ఎన్‌సీసీ పూర్వ విద్యార్థుల సంఘంలో తొలి సభ్యత్వం స్వీకరించిన సందర్భంగా– తన పూర్వ సహసభ్యులు దేశ సేవకోసం ముందుకొచ్చి, సాధ్యమైన రీతిలో సహకరించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

భారతదేశం పరాక్రమ లేమితో ఎన్నడూ యుద్ధంలో ఓడిపోలేదని తన వెనుక కనిపిస్తున్న చరిత్రాత్మక ఝాన్సీ కోట సాక్షిగా చెబుతున్నానని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆనాడు బ్రిటిష్ వారితో సమానంగా రాణి లక్ష్మీబాయికి వనరులు, ఆధునిక ఆయుధాలు ఉంటే దేశ స్వాతంత్ర్య చరిత్ర మరొక విధంగా ఉండేదని ఆయన అన్నారు. చిరకాలం నుంచీ భారత్ ప్రపంచంలో అతిపెద్ద ఆయుధ కొనుగోలుదారు దేశాల్లో ఒకటిగా ఉ ందని ప్రధానమంత్రి అన్నారు. కానీ, నేడు 'మేక్ ఇన్ ఇండియా.. మేక్ ఫర్ ది వరల్డ్' అన్నదే మన తారకమంత్రమని పేర్కొన్నారు. ఆ మేరకు భారత్ తన బలగాలకు స్వావలంబన కల్పించేందుకు కృషి చేస్తోందని, ఈ కృషిలో ఝాన్సీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన ప్రకటించారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధ వాతావరణ సృష్టి దిశగా 'రాష్ట్ర రక్షా సంపర్పణ్ పర్వ్' వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడగలవని ప్రధానమంత్రి అన్నారు. మన జాతీయ వీరులు, వీరనారుల అమరగాథలను కూడా మనం ఘనంగా సంస్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

విమానయాన రంగాన్ని మరింత పటిష్టం చేయడానికి సహకరించి తోడ్పాటు అందించాలని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు విజ్ఞప్తి చేసిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సిందియా

న్యూఢిల్లీ, నవంబర్ 20:విమానయాన రంగాన్ని మరింత పటిష్టం చేయడానికి సహకరించి తోడ్పాటు అందించాలని అన్ని వర్గాలు ముఖ్యంగా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సిందియా విజ్ఞప్తి.ఈ రోజు ఇక్కడ జరిగిన రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల పౌర విమానయాన శాఖల మంత్రుల సమావేశంలో శ్రీ సింధియా మాట్లాడారు. దేశ ఆర్థికాభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న విమానయాన రంగం కోవిడ్ సమయంలో దారుణంగా దెబ్బ తిన్నదని ఆయన వ్యాఖ్యానించారు.సమిష్టి కృషితో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి ఈ రంగాన్ని విస్తరించడానికి, వికేంద్రీకరణకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన అన్నారు. విమానయాన రంగ అభివృద్ధికి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని శ్రీ సింధియా హామీ ఇచ్చారు. సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం రహస్యంగా ఎటువంటి నిర్ణయాలు అమలు చేయడం లేదని శ్రీ సింధియా స్పష్టం చేశారు. అన్ని శాఖల సహకారంతో సమగ్ర విధానాలను అమలు చేసి కోవిడ్–19 రూపంలో ఎదురైన సవాళ్లను అవకా

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): . వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు ఐకేపీ సెంటర్లను , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ హాజరయ్యారు . అనంతరం వారు మాట్లాడుతూ రైతుల బాధ చూస్తుంటే ఒక్కొక్కరు ఇరవై రోజుల నుండి ఈ వరి ధాన్యం కుప్పలు మీదనే పడుకుంటున్న తీరు కలచివేసిందని అవేదన వ్యక్తం చేశారు . అకాల వర్షాలకు వరి ధాన్యం మొలకలు వస్తున్నాయని , రైతుల బాధను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు . వడ్లను ప్రభుత్వం కొనడంలో జాప్యం ఎందుకు చేస్తుందని ప్రశ్నించారు . రైతును రాజు చేస్తానన్న సీఎం కేసీఆర్ మాటలు నీటి మూటలేనని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామియాదవ్ ,జగన్మోహన్ రెడ్డి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ,పాత సత్యలక్ష్మి, రేణుక, లహరి, రాముగౌడ్, మండే రాజు, రాజేష్ తదితరులు ఉన్నారు

మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు నాంపల్లి కి చెందిన విమలమ్మ తన కుమారుడు కదంభ శ్రీనివాస్ ద్వితీయ సంవత్సరీకం సందర్భంగా అతని జ్ఞాపకార్థంగా 100 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోటూరి మధు మాట్లాడుతూ తమ చిన్ననాటి మిత్రుడు దివంగత శ్రీనివాస్ జ్ఞాపకార్థం అన్నదానం చేయాలని శ్రీనివాస్ తల్లి విమలమ్మ ట్రస్టు సభ్యులను సంప్రదించగా ట్రస్ట్ కార్యాలయం ముందు అన్నదానం నిర్వహించామని, శ్రీనివాస్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకుంటున్నానని, ఇంతటి గొప్ప మనసున్న మాతృమూర్తి విమల మ్మకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో మన చారిటబుల్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా వారణాసిలో బలవర్ధక బియ్యం వినియోగంపై మహిళలకు అవగాహనా సదస్సు

న్యూఢిల్లీ, నవంబర్ 20:ఆజాది కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా వారణాసిలో కేంద్ర ఆహారం,ప్రజా పంపిణీ శాఖ బలవర్ధక బియ్యం వినియోగంపై మహిళలకు ఒక రోజు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాణీ లక్ష్మీబాయి జన్మస్థలమైన వారణాసిలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖలో భాగమైన ఆహారం ప్రజా పంపిణీ శాఖ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013 నిబంధనల కింద అమలు చేస్తున్న సమగ్ర శిశు అభివృద్ధి సేవల కింద అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై సదస్సులో లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం కింద ఆరు నెలల నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు, గర్భిణులు,పిల్లలకు పాలు ఇస్తున్న తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించి, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేస్తున్న బలవర్ధక బియ్యం పోషక విలువలను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వారణాసిలోని విహెచ్ యూ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లలు, గర్భిణులు, పాలిస్తున్న తల్లులు తీసుకోవలసిన పోషక ఆహారం పై ప్రదర్శన నిర్వహించారు.

ఉత్తర ప్రదేశ్ ఐసిడిఎస్ డిప్యూటీ డైరెక్టర్, యూనిసెఫ్ జోనల్ అధికారి పిల్లలు, మహిళలకు పోషక ఆహార అంశంపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఆయన వివరించారు. బలవర్ధక బియ్యం ప్రాధాన్యతను ఆయన వివరించారు.

కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి అనుభవాలు, సవాళ్ల ను తెలుసుకోవడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం కేంద్రం నుంచి వచ్చిన ఒక బృందం ఒక చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేసి పనితీరును సమీక్షించి లబ్ధిదారులకు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించింది.

డిఎఫ్ పిడి సీనియర్ ఆర్థిక సలహాదారు శ్రీమతి మమతా శంకర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఎన్ఎఫ్ఎస్ఏ అధికారులు శ్రీ కే.కే.గితే, శ్రీమతి మోనికా సింగ్ , శ్రీ అభయ్ శ్రీవాస్తవ,, శ్రీ అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

మోల్టెన్ మెటల్ ఆపరేషన్‌లో భాగంగా 85.58 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న 4గురు విదేశీయులను అదుపులోకి తీసుకున్న డిఆర్ఐ

న్యూఢిల్లీ, నవంబర్ 20: డైరెక్టొరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ ఐ) మోల్టెన్ మెటల్ అన్న పేరుతో నిర్వహించిన నిఘా ఆపరేషన్‌లో పలువురు భారతీయులు, విదేశీ (చైనీయులు, తైవానీయులు, దక్షిణ కొరియన్లు) పౌరులు ఎయిర్ కార్గో మార్గం ద్వారా హాంగ్‌కాంగ్ నుంచి భారత్‌కు బంగారాన్ని దొంగరవాణా చేస్తున్నట్టు గుర్తించారు.బంగారం దొంగరవాణా యంత్ర భాగాల రూపంలో దేశంలోకి ప్రవేశిస్తోందని, స్థానిక మార్కెట్లలో దానిని అమ్మే ముందు దానిని కరిగించి, కడ్డీలు/ సిలెండర్లగా మలుస్తున్నారని నిఘా సమాచారం సూచించింది. నిఘా వర్గాల సమాచారం మేరకు రంగంలోకి దిగిన డిఆర్ఐ అధికారులు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ కార్గో కంప్లెక్స్ కు వచ్చిన ఒక దిగుమతి సరుకును తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో వారు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించిన ఎలక్ట్రోప్లేటింగ్ యంత్రాలను కనుగొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఇఐ లామినేట్లను బంగారంపూత పూసిన నికెల్‌తో తయారు చేశారని, ముఖ్యంగా బంగారం గుర్తించకుండా దాచేందుకు ఈ పని చేశారని గుర్తించారు. దిగుమతి చేసిన 80 ఎలెక్ట్రోప్లేటింగ్ మషీన్ల నుంచి దాదాపు1 కెజీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వేగవంతమైన తదుపరి చర్యలలో, ఇదే కార్యనిర్వహణ పద్ధతిని అనుసరించి ఇంతకుముందు భారత్‌లోకి దొంగరవాణా చేసిన 5,409 కిలోల విదేశీ మూలాల కలిగిన బంగారాన్ని ఢిల్లీకి చెందిన నగల వర్తకుడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. తర్వాత, చత్తర్‌పూర్, గుడ్‌గాంవ్‌లలో పలు అద్దెకు తీసుకున్న ఇళ్ళపై చేపట్టిన సోదాలలో నలుగురు విదేశీ పౌరులు (ఇద్దరు దక్షిణ కొరియన్లు, తైవాన్, చైనాల నుంచి ఒక్కొక్కరు) తదుపరి పంపిణీ కోసం ఇఐ లామినేట్ల రూపంలో దొంగరవాణా చేసిన బంగారాన్ని ఆధునిక మెటలర్జికల్ పద్ధతు సాయంతో కడ్డీలు/ సిలెండర్లుగా మారుస్తున్నట్టు కనుగొన్నారు.

52వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 20:ఆసక్తిగల ఔత్సాహిక సినిమా ప్రేమికులందరికీ ఆహ్వానం. సినిమాల పట్ల మన ప్రేమను మళ్లీ పునరుజ్జీవింప జేసుకోవడంతో పాటు, మనం పంచుకున్న మానవ అనుభవాల వైవిధ్యం, స్ఫూర్తితో నిండిన పండుగల సంరంభంలో మునిగిపోవడానికి ఇది సమయం.

అవును, ఆసియాలోనే పురాతనమైన, భారతదేశంలోనే అతిపెద్ద చలనచిత్రోత్సవం 52వ ఎడిషన్, భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐ.ఎఫ్.ఎఫ్.ఐ.) రేపు (2021 నవంబర్, 20వ తేదీన) గోవా బంగారు తీరంలో వర్ణ శోభితంగా ప్రారంభం అయింది.

కేంద్ర సమాచార, ప్రసార, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖల మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ తో పాటు గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కేంద్ర సమాచార, ప్రసార, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

ప్రపంచ సినిమా ఔన్నత్యాన్ని చాటి చెప్పే ఉద్దేశ్యంతో, 1952 లో మొదటిసారి ప్రారంభమై, ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ చలన చిత్రోత్సవాలు, ప్రస్తుతం, గోవా రాష్ట్రంలో జరుగుతున్నాయి.

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. 2021 నవంబర్, 20వ తేదీ నుండి, 28వ తేదీ వరకు జరుగుతుంది. వివిధ దేశాల సామాజిక, సాంస్కృతిక నైతికత నేపథ్యంలో వారి సినిమా సంస్కృతులను అర్థం చేసుకోవడానికి, ప్రశంసించడానికి అనువైన ఒక వేదికను ఈ ఉత్సవం అందిస్తుంది. ఈ ఉత్సవాన్ని, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని చలన చిత్రోత్సవాల డైరెక్టరేట్ తో పాటు, గోవాలోని ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ, గోవా ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

గోవా, పనాజీలోని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో - సల్మాన్ ఖాన్, రణవీర్ సింగ్, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా దేశ్‌ముఖ్, శ్రద్ధా కపూర్ తదితర ప్రముఖ చలన చిత్ర నటీనటుల సమక్షంలో ప్రారంభోత్సవ వేడుకకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. లో ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు చెందిన 300 చిత్రాలను ప్రదర్శించనున్నారు. ప్రముఖ సినీ నిర్మాత కరణ్ జోహార్ తో పాటు, టెలివిజన్ కార్యక్రమాల ద్వారా ప్రముఖుడు మనీష్ పాల్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలు గా వ్యవహరించనున్నారు.

ప్రస్తుతం కొనసాగుతున్న కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల కారణంగా, ఈ సంవత్సరం ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ని రెండు రకాలుగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల ప్రతినిధులు తమ తమ ఇళ్లలోనే సౌకర్యవంతంగా కూర్చొని దృశ్య మాధ్యమం ద్వారా చలనచిత్రాలు వీక్షించడానికి, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. లో ప్రదర్శించే చిత్రాలు:

సుమారు 12 ప్రపంచ ప్రీమియర్లు; సుమారు 7 అంతర్జాతీయ ప్రీమియర్లు; 26 ఆసియా ప్రీమియర్లు; 64 ఇండియా ప్రీమియర్లతో అంతర్జాతీయ విభాగంలో దాదాపు 73 దేశాల నుండి 148 చిత్రాలను ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. లో ప్రదర్శించనున్నారు. ఈ ఏడాది ఉత్సవానికి 95 దేశాల నుండి 624 సినిమాలు వచ్చాయి, కాగా, ఏడాది 69 దేశాలు మాత్రమే పాల్గొన్నాయి.

కార్లోస్ సౌరా దర్శకత్వం వహించిన 'ది కింగ్ ఆఫ్ ఆల్ ది వరల్డ్' (ఎల్ రే డి టోడో ఎల్ ముండో) అనే చిత్రం ఈ ఉత్సవంలో ప్రారంభ చిత్రంగా ప్రదర్శించనున్నారు. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రీమియర్ విభాగంలో కూడా ఉంది. వెనిస్ చలన చిత్రోత్సవంలో ఉత్తమ దర్శకునిగా విజేతగా నిలిచిన జేన్ కాంపియన్ దర్శకత్వం వహించిన "ది పవర్ ఆఫ్ ది డాగ్" ఈ ఉత్సవంలో "మిడ్ ఫెస్ట్ చిత్రం" గా ఎంపికయ్యింది. దర్శకుడు అస్గర్ ఫర్హాదీ దర్శకత్వం వహించిన గ్రాండ్ ప్రిక్స్ అవార్డు పొందిన "ఎ హీరో" అనే చిత్రాన్ని, ఈ ఉత్సవంలో ముగింపు చిత్రంగా ప్రదర్శించనున్నారు.

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ప్రపంచ పనోరమా విభాగంలో, ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన 55 అత్యుత్తమ చలన చిత్రాలను ప్రదర్శించనున్నారు. ఈ చలన చిత్రోత్సవం "కెలిడోస్కోప్" విభాగంలో ప్రదర్శనకు, టైటాన్ (ఫ్రెంచ్) మరియు సౌద్ (అరబిక్) వంటి సినిమాలతో సహా 11 చలన చిత్రాలను ఎంపిక చేశారు.

పునరావలోకన విభాగం:

52వ ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. లో "రెట్రోస్పెక్టివ్" విభాగంలో ప్రఖ్యాత హంగేరియన్ చిత్ర నిర్మాత బేలా టార్ మరియు రష్యన్ చిత్ర నిర్మాత, రంగస్థల దర్శకుడు ఆండ్రీ కొంచలోవ్‌స్కీ పాల్గొంటారు.

రచయిత, చిత్ర నిర్మాత, బేలా టార్ తన స్వంత దృశ్య శైలిని సృష్టించారు. ఆయన చలన చిత్రాలు బెర్లిన్, కేన్స్, లోకర్నో చలన చిత్రోత్సవాల్లో కూడా ప్రశంసలు పొందాయి.

కొంచలోవ్‌స్కీ చలనచిత్రాలు కేన్స్ గ్రాండ్ ప్రిక్స్ స్పెషల్ డు జ్యూరీ, ఫిప్రెస్కీ అవార్డు, రెండు సిల్వర్ లయన్స్, మూడు గోల్డెన్ ఈగిల్ అవార్డులు, ప్రైమ్-టైమ్ ఎమ్మీ అవార్డు తో సహా అనేక ప్రశంసలను గెలుచుకున్నాయి.

ఇండియన్ ఫిల్మ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ 2021 :

ఈ ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ప్రముఖ నటి, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి హేమమాలిని కి "ఇండియన్-ఫిల్మ్-పర్సనాలిటీ- ఆఫ్-ది-ఇయర్-2021" అవార్డును ప్రదానం చేయనున్నారు. ప్రముఖ గీత రచయిత, సి.బి.ఎఫ్.సి. చైర్-పర్సన్ శ్రీ ప్రసూన్ జోషి కి ముగింపు రోజున అవార్డును అందజేయనున్నారు. భారతీయ సినిమా రంగానికి దశాబ్దాలుగా వారు ఎంతో కృషి చేస్తున్నారు. వారి ప్రతిభ తరతరాలుగా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

స్వర్గస్తులైన చలనచిత్ర ప్రముఖులకు నివాళి :

స్వర్గస్తులైన సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులకు భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రతి ఏటా నివాళులర్పిస్తుంది. 52వ ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. కార్యక్రమాలలో భాగంగా "నివాళి సమర్పించే విభాగం" లో బెర్ట్రాండ్ టావెర్నియర్, క్రిస్టోఫర్ ప్లమ్మర్, జీన్-క్లాడ్ క్యారియర్, జీన్-పాల్ బెల్మోండో చిత్రాలను అనుభవజ్ఞులైన ప్రముఖులకు నివాళిగా ప్రదర్శించనున్నారు. భారతీయ చలనచిత్ర ప్రముఖులైన బుద్ధదేబ్ దాస్ గుప్తా (దర్శకుడు), దిలీప్ కుమార్ (నటుడు), నెడుముడి వేణు (నటుడు), పునీత్ రాజ్‌కుమార్ (నటుడు), సంచారి విజయ్ (నటుడు), సుమిత్రా భావే (దర్శకులు), సురేఖ సిక్రీ (నటి) వామన్ భోంస్లే (ఫిల్మ్ ఎడిటర్) లకు కూడా ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ఈ సందర్భంగా నివాళులర్పిస్తుంది.

వెండి తెరపై మొట్ట మొదటి జేమ్స్ బాండ్ గా పేరుగాంచిన సర్ సీన్ కానరీ కి ఈ ఉత్సవం ప్రత్యేక నివాళులర్పిస్తుంది.

మొదటి సారి ఐ.ఎఫ్.ఎఫ్.ఐ.లో :

75 మంది సృజనాత్మక మేధావులు :ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ఈ ఏడాది మొదటి సారిగా, 75 మంది యువ చిత్ర నిర్మాతలు, నటులు, గాయకులు, రచయితలు మొదలైన వారిని భారతదే శంలోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ఉత్సవంలో తమ ప్రతిభను ప్రదర్శించ డానికి ఒక వేదికను అందిస్తోంది. ప్రముఖ చిత్ర నిర్మాతలు, పరిశ్రమ నిపుణులతో కలవడం తో పాటు, ఈ ఉత్సవంలో నిర్వహించే మాస్టర్ క్లాసులకు హాజరు కావడానికి అవకాశం కల్పిస్తూ, వీరిని, ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ఆహ్వానించింది. ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్ స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న యువ చిత్ర నిర్మాతల కోసం ఒక పోటీ నిర్వహించి, తద్వారా 75 మంది ప్రతిభావంతులైన యువకులను ఎంపిక చెయ్యడం జరిగింది.

బ్రిక్స్ చలన చిత్రోత్సవం:

ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. తో పాటు, మొట మొదటిసారిగా, ఐదు బ్రిక్స్ దేశాలకు చెందిన చలనచిత్రాలను బ్రిక్స్ చలన చిత్రోత్సవం ద్వారా ప్రదర్శించనున్నారు. కాగా, ఇది ఆరవ బ్రిక్స్ చలన చిత్రోత్సవం. బ్రిక్స్ దేశాలైన, బ్రెజిల్; రష్యా; దక్షిణ ఆఫ్రికా; చైనా; భారతదేశంతో సహా ఐదు దేశాలపై, 52వ ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ విభాగంలో మొత్తం 8 చలన చిత్రాలను ప్రదర్శించనున్నారు. "కంట్రీ-ఆఫ్-ఫోకస్" అని వ్యవహరించే ఈ విభాగంలో ఆయా దేశాలకు చెందిన సినిమా నైపుణ్యంతో పాటు చలన చిత్ర రంగ అభివృద్ధికి ఆయా దేశాలు చేపట్టిన కృషిని ప్రత్యేకంగా గుర్తిస్తారు.

ఎన్.ఎఫ్.డి.సి. ఫిల్మ్ బజార్ ను కూడా ఈ సందర్భంగా దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించనున్నారు.

ఓ.టి.టి. లతో భాగస్వామ్యం:

ఈ ఉత్సవంలో పాల్గొనడానికి ప్రధాన ఓ.టి.టి. మాధ్యమాలను, ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. మొదటిసారి ఆహ్వానించడం మరో విశేషం. నెట్-ఫ్లిక్స్; అమెజాన్ ప్రైమ్; జీ5; ఊట్; సోనీ లైవ్ వంటి ప్రధాన ఓ.టి.టి. మాధ్యమాలు ప్రత్యేక మాస్-క్లాసెస్; కంటెంట్ లాంచ్ లు; ప్రివ్యూలు; క్యూరేటెడ్-ఫిల్మ్-ప్యాకేజీ-స్క్రీనింగ్ వంటి అనేక ఇతర ప్రత్యక్ష; దృశ్య మాధ్యమ కార్యక్రమాల ద్వారా ఈ చలన చిత్రోత్సవంలో పాల్గొంటున్నాయి. పారిస్ లోని ప్రఖ్యాత స్కూల్ ఆఫ్ ఇమేజ్ అండ్ ఆర్ట్స్, "గోబెలిన్స్ - స్కూల్ ఎల్'ఇమేజ్" ద్వారా 3-రోజుల దృశ్య మాధ్యమ మాస్టర్-క్లాస్ ను నెట్-ఫ్లిక్స్ నిర్వహిస్తోంది.

'ది పవర్ ఆఫ్ ది డాగ్' అనే జేన్ క్యాంపియన్ చిత్రాన్ని, ఇండియా ప్రీమియర్ లో ప్రత్యేకంగా ప్రదర్శించడానికి నెట్-ఫ్లిక్స్ సంస్థ ఏర్పాట్లు చేసింది. 'ధమాకా' చిత్రం ప్రత్యేక ప్రదర్శన ను ఏర్పాటు చేయాలని కూడా నెట్-ఫ్లిక్స్ ప్రతిపాదించింది. అదేవిధంగా, చిత్రంలో ప్రతిభ కనబరచిన కార్తీక్ ఆర్యానంద్ ద్వారా చిత్ర పరిచయం తో సహా, రవీనాటాండన్, అశుతోష్ రానా నటించిన రాబోయే క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ - 'అరణ్యక్' మొదటి ఎపిసోడ్ ప్రివ్యూ ప్రదర్శించడానికి కూడా నెట్-ఫ్లిక్స్ ఏర్పాటు చేసింది.

స్కామ్-1992 స్క్రిప్ట్ రచయిత ? సుమిత్ పురోహిత్, సౌరవ్ డే ద్వారా ఒక మాస్టర్ క్లాస్ ఏర్పాటుచేయాలని, సోనీ లైవ్ ప్రతిపాదించింది, ఈ కార్యక్రమాన్ని స్టూడియో నెక్స్ట్ బిజినెస్ హెడ్ ఇంద్రనీల్ చక్రవర్తి నిర్వహిస్తారు.

జీ-5 ప్రత్యేకంగా ఏ.ఎఫ్.ఎఫ్.ఐ. కోసం నితీష్ తివారి ఉ అశ్విని అయ్యర్ తో బ్రేక్‌పాయింట్ - ప్రముఖ పేస్ ఉ భూపతి సీరిస్ ను సృష్టించింది.

సత్యజిత్ రే జీవన సాఫల్య పురస్కారం :

గోవాలో జరిగే 52వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో మొట్టమొదటి సత్యజిత్ రే జీవన సాఫల్య పురస్కారాన్ని శ్రీ ఇస్తేవాన్ సజాబో మరియు శ్రీ మార్టిన్ స్కోర్సెస్ లకు ప్రదానం చేయనున్నారు. మెఫిస్టో (1981); ఫాదర్ (1966) వంటి కళాఖండాలకు ప్రసిద్ధి చెందిన, విమర్శకుల ప్రశంసలు పొందిన, హంగేరియన్ చలన చిత్ర దర్శకుడు - ఇస్తేవాన్ సజాబో. కాగా, కొత్త హాలీవుడ్ శకానికి చెందిన ఒక ప్రధాన వ్యక్తి గా, చలనచిత్ర చరిత్రలో గొప్ప, అత్యంత ప్రభావవంతమైన దర్శకులలో ఒకరి గా, విస్తృతంగా గుర్తింపు పొందిన వ్యక్తి - మార్టిన్ స్కోర్సెస్.కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ ప్రిక్స్ గెలుచుకున్న అస్గర్-ఫర్హాదీ చిత్రం "ఎ హీరో" ప్రదర్శనతో, ఈ ఐ.ఎఫ్.ఎఫ్.ఐ.-52 ముగుస్తుంది. ఆజాదీ-కా-అమృత్-మహోత్సవ్ వేడుకలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక చేసిన 18 సినిమాలు కూడా ప్రదర్శించనున్నారు.

సినిమాతో సమానంగా నాటకరంగానికి ప్రాధాన్యత పెరగాలి - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 20:నాటకాలు సమాజంలోని పరిస్థితులను, వాస్తవ స్థితిగతులను ప్రతిబింబిస్తాయని, అలాంటి నాటకాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. సినిమారంగంతో సమానంగా నాటకరంగానికి ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

హైదరాబాద్ లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ సమావేశ మందిరంలో జరిగిన 'నాటక సాహిత్యోత్సవం' కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి పాల్గొని, ప్రసంగించారు. తెలుగు సాహితీ ప్రపంచంలో పేరెన్నికగన్న 100 ప్రసిద్ధ నాటకాల సంకలనంగా రూపొందిన 6 సంకలనాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంపై ప్రభావం చూపించడంలో నాటకాల పాత్ర కీలకమన్నారు. భాష ఉన్నతికి చిరునామాగా, సామాజిక హితాన్ని కాంక్షిస్తూ, ప్రజలకు విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచే నాటకాలకు పూర్వవైభవం రావాలని ఉపరాష్ట్రపతి ఆకాంక్షించారు.

అనేక భావజాలాలకు, అనేక సామాజిక ఉద్యమాలకు స్పందించడం, ఎప్పటికప్పుడు సామాజిక వాస్తవికతను విమర్శనాత్మకంగా ప్రతిబింబించడం నాటకాల్లో మనకు కనపడుతుందన్న ఉపరాష్ట్రపతి, సినిమా వచ్చాక నాటకం బలహీన పడిందని చాలా మంది అంటుంటారని కానీ తాను ఆ వాదనతో ఏకీభవించడం లేదని స్పష్టం చేశారు. నాటక రంగం సింహావలోకనం చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని, సినిమాతో సమానంగా నాటకం, దాని ప్రాధాన్యతను నిలబెట్టుకోవాలనేదే తన ఆకాంక్షన్నారు. సమాజాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేక్షకుల నాడి పట్టుకున్న కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందన్నారు. 'మారే కాలంతోపాటే, మరెన్నో మార్పులు, ఇంకెన్నో ఆవిష్కరణలు చోటు చేసుకుంటాయి. ఈ నేపథ్యంలో మార్పును స్వాగతించడంతో పాటు, మంచి మార్పును తరతరాలకు నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది' అని ఉపరాష్ట్రపతి సూచించారు.

ప్రభుత్వాలే కాకుండా, ప్రైవేట్ సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు నాటక రంగానికి ప్రోత్సాహం ఇచ్చేందుకు ముందుకు రావాలన్న ఉపరాష్ట్రపతి, ముఖ్యంగా ప్రైవేట్ టీవీ ఛానెళ్ళు నాటకాలకు ప్రోత్సాహం అందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు సైతం పిల్లలకు విద్యతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాల దిమారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ప్రక్రియలో మార్పులు రావాల్సిందేనన్న ఉపరాష్ట్రపతి, స్వరాజ్య ఉద్యమ కాలంలో ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని బలంగా నాటేందుకు నాటకాలు ఎంతగానో కృషి చేశాయని గుర్తుచేశారు. మహాత్మాగాంధీని సైతం నాటకం ఎంతో ప్రభావితం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సత్యహరిశ్చంద్ర నాటకం ద్వారా సత్యనిష్ఠ గొప్పతనాన్ని గాంధీజీ అలవర్చుకున్న విషయాన్ని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

శ్రవణ సహిత దృశ్యరూపకమే నాటకమని, జానపద కళలు విలసిల్లుతున్న కాలంలో ప్రజలకు మరింత చేరువైన నాటకాలు.. విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించాయని ఆయన అన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత లేకపోయినా, భాష ఉన్నతిని కాపాడిన ఘనత నాటకాలకు దక్కుతుందన్నారు. ఒకప్పుడు చదువుతో సంబంధం లేకుండా.. అనేక నాటకాల ద్వారా ఎన్నో పద్యాలను ప్రజలు అలవోకగా చెప్పేవారన్నారు.

భారతీయ సమజాన్ని పట్టి పీడిస్తున్న అనేక వివక్షలను నాటకం ఎండగట్టిందని, ముఖ్యంగా సామాజిక వివక్షలకు వ్యతిరేకంగా నాటకం ఓ ఉద్యమమే చేసిందన్నారు. కన్యాశుల్కం, వరకట్నం, లింగ వివక్ష వంటివి సమాజ అభివృద్ధిని ఎలా వెనుక్కునెడుతున్నాయో అనేక నాటకాలు తెలియజేశాయన్నారు. రాజకీయ రంగంలోని అనారోగ్య ధోరణులను సైతం ప్రశ్నించిన నాటకాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఛత్రపతి శివాజీ, అల్లూరి సీతారామరాజు, కందుకూరి వీరేశలింగం, టంగుటూరి ప్రకాశం పంతులు, కన్నెగంటి హనుమంతు వంటి నాయకుల జీవితాలను ప్రతిబింబించే నాటకాలకు కూడా కొదవలేదన్నారు.

స్వచ్ఛభారత్ వంటి ఉద్యమాలు ప్రజలకు మరింత చేరువకావడంలో నాటక కళాకారులు, జానపద కళాకారులు పోషించిన పాత్రను ఈ సదర్భంగా ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. కోవిడ్ సమయంలోనూ ప్రజలకు అవగాహన కల్పించడంలో నాటక కళాకారుల పాత్రను అభినందించారు.

1880 నుంచి 2020 మధ్యకాలంలో తెలుగు సాహిత్యంలో వచ్చిన 100 ప్రసిద్ధ తెలుగు నాటకాలను 6 సంకలనాలుగాతీసుకురావడం, వాటి

ఘనంగా టీపు సుల్తాన్ జయంతి వేడుకలు..

కరీంనగర్ నవంబర్ 20:(నేటినిజం ప్రతినిధి): మైసూర్ పులి..దేశ స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో యుద్ధం చేసి..నెలకొరిగిన వీరుడు..భారతమాత ముద్దుబిడ్డ టీపు సుల్తాన్ 271వ జయంతి వేడుకలు నగరంలోని 4వ డివిజన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. టీపు సుల్తాన్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచారు.

ఈసందర్భంగా సర్వర్ ఖాన్ మాట్లాడుతూ దేశాన్ని ఆంగ్లేయులు ఆక్రమించి దూరాభాతాలకు పాల్పడుతూ.. దేశ సంపదను కొల్లగొడుతూ తెల్ల రాజ్యానికి తరలిస్తున్న తరుణంలో వాటిని తీవ్రంగా వ్యతిరేకించి..చిన్న వయసులోనే వారిపై యుద్ధం ప్రకటించి..వారితో ప్రత్యక్ష పద్ధతిలో తలపడి యుద్ధం లో నెలకొరిగిన యోధుడు టీపు సుల్తాన్ అని కొనియాడారు.

నేటి పాలకులు టీపు సుల్తాన్ పోరాటాన్ని..నాడు జరిగిన చరిత్ర ను వక్రీకరించి.. అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీపు సుల్తాన్ గొప్ప దేశ భక్తుడని..ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం దళిత నాయకులు శంకర్ బాబు . సుధాకర్ చిన్న, ఎంఐఎం కో కార్పొరేటర్ అలీ భాయ్, ఎంఐఎం వార్డు అధ్యక్షులు సాజిద్.. తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు గారి కుటుంబంపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి , ప్రతిపక్ష నేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని వైసీపీ నాయకులు అవమానపరిచిన తీరు సిగ్గుమాలిన చర్య,బాధాకరమైన చర్య అని ప్రపంచంలోని తెలుగువారందరూ ఖండించవలసిందిగా తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ కోరారు , 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా,ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తిని ఇలా అవమానించడం సిగ్గుమాలిన చర్య అని,ఎదుటివారిని పల్లెత్తు మాట కూడా అనని చంద్రబాబు గారిని వైసిపి ఎమ్మెల్యేలు,మంత్రులు నోటికొచ్చినట్లు తిడుతూ అవమానపరుస్తూ మాట్లాడడం హేయమైన చర్య.ఈ వైసీపీ నేతల ఆగడాలను చూస్తుంటే మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా మరెక్కడైనా ఉన్నామా అనే అనుమానం కలుగుతుంది.ఇది విజ్ఞత కలిగిన తెలుగు ప్రజలు ఆలోచించవలసిన విషయం. చంద్రబాబు నే కాకుండా ఏ రోజు రాజకీయాలు మాట్లాడని, రాజకీయాలతో సంబంధం లేని ఆయన భార్య భువనేశ్వరి దేవి ని కూడా కించపరుస్తూ నిండు సభలో అవమానకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరం. సిగ్గు,శరం లేని,నీతిమాలిన వైసిపి ఎమ్మెల్యేలు,మంత్రులు అహంకారంతో వ్యక్తిగతంగా బాబు ని,వారి కుటుంబ సభ్యులను అసభ్యకరంగా అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో టీ,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడలో కిసాన్ విజయ్ దివాస్ ర్యాలీ

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పిలుపు మేరకు కిసాన్ విజయ్ దివాస్ కేంద్రం రైతు చట్టం రద్దు చేసినందుకు రైతుల పోరాటానికి గుర్తుగా బైక్ ర్యాలీ తిప్పాపురం నుండి కోరుట్ల బస్టాండ్ వరకు నిర్వహించడం జరుగుతుంది కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు వ్యతిరేక బిల్లులను రద్దు చేసినందుకు ఈరోజు ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎంత మొత్తుకున్నా 3 రైతు వ్యతిరేక బిల్లును రాజ్యసభలో ఆమోదింపజేయడం మళ్ళీ నిన్నటి రోజున అవి వెనక్కి తీసుకుంటామని చెప్పడం రైతులను ఇబ్బంది కరంగా చేయడమే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తోం దని వారన్నారుఈ ర్యాలీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సంగ స్వామియాదవ్, జగన్మోహన్ రెడ్డి , చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ,కనికరపు రాకేశ్ ,రాముగౌడ్, పాత్ర సత్యలక్ష్మి,నాగుల విష్ణు ,రాజు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

ధర్మకేతనం సాహిత్య కళాపీఠం

(రి.నెం.663/2017)

సంయుక్త నిర్వహణలో

కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్ రచించిన "గజల్ జోత్స్న" పుస్తకావిష్కరణ

మరియు అవార్డుల ప్రధానోత్సవ సభ

తేది : 29-11-2021 సోమవారం, సా॥ 6.00 గం.లకు, వేదిక : రవీంద్రభారతి సెమినార్ హాల్, హైదరాబాద్.

బ్రహ్మశ్రీ నారాయణదాసు శ్రీరామాచార్యులు స్మారక సాహితి పురస్కారం - 2020

స్వీకర్త : విద్వత్కవి సాహితీ సుధానిధి డా॥ తిరుమల శ్రీనివాసాచార్య గారు

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2019

స్వీకర్త : డా॥రాధ సారంగ పాణి గారు

హెడ్ ఆఫ్ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యూజిక్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

శ్రీమతి నారాయణదాసు వేంకటశేషమ్మ స్మారక పురస్కారం - 2020

స్వీకర్త : ప్రఖ్యాత నవలారచయిత్రి శ్రీమతి పోల్కంపల్లి శాంతాదేవి గారు

కార్యక్రమం

సభాధ్యక్షులు : శ్రీ సారిపల్లి కొండల్ రావు, సాంస్కృతిక బంధు

ముఖ్య అతిథి - ఆవిష్కర్త : డా. కె.వి. రమణాచారి, విశ్రాంత ఐ.ఏ.యస్. అధికారి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ, సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

ప్రత్యేక అతిథి, పుస్తక సమీక్షకులు : శ్రీ బిక్కి కృష్ణ, సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ కవి, విమర్శకులు

గౌరవ అతిథులు : శ్రీ బైస దేవదాస్, నేటి నిజం పత్రిక సంపాదకులు; శ్రీ సూరారం శంకర్, ప్రముఖ గజల్ కవి

ఆత్మీయ అతిథులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు సాహితీ కిరణం సంపాదకులు; శ్రీ అవుసుల భానుప్రకాశ్ అవధాని; శ్రీ జె. రామకృష్ణరాజు ప్రముఖ కవి; శ్రీ ఇరువింటి వెంకటేశ్వరశర్మ ప్రముఖ కవి

ప్రముఖ కవులచే కవిసమ్మేళనం

శ్రీమతి శైలజా మిత్ర, శ్రీమతి శిష్టామాధవి, శ్రీమతి సుధారాణి, శ్రీమతి వాసిరెడ్డి మల్లేశ్వరీ, డా॥ గడ్డం శ్యామల, శ్రీమతి శశిబాల, శ్రీమతి పి.వి. సుజాత, శ్రీమతి రాజేశ్వరీ, శ్రీమతి పున్న విజయలక్ష్మి, శ్రీమతి అరుణ కుమారి, శ్రీమతి గూడూరు విజయ లక్ష్మి, శ్రీమతి వీణ, శ్రీ సిరికొండ నరసింహరాజు, శ్రీ ఉదయబాబు కొత్తపల్లి, శ్రీ మధుసూదన శర్మ, శ్రీ గన్నోజు శ్రీనివాసాచారి, శ్రీ కావ్యసుధ, శ్రీ కపిలవాయి అశోక్ బాబు, శ్రీ కామేశ్వరరావు, శ్రీ జెల్లి విద్యాధర్ రావు, శ్రీ అబ్దుల్ రషీద్, డా॥ ఎం. నాగేశ్వరరావు, శ్రీ సుతారపు వెంకటనారాయణ, శ్రీ ప్రతాపవెంకట సుబ్బారావు, డా॥ హన్మంత రెడ్డి

సభాసమన్వయం: శ్రీ పెద్దూరి వెంకటదాసు

ఆహ్వానం: ఎన్వీ రఘువీర్ ప్రతాప్, సెల్ : 9440551552

ఏ దేశం మనదేశం కంటే గొప్పది కాదు.. సిద్ధూ వ్యాఖ్యలపై స్పీకర్ ఓంబిర్లా

న్యూఢిల్లీ, నవంబర్ 20: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఇవాళ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 29 నుంచి లోక్‌సభ సమావేశాలు మొదలవుతాయని, ఈ సారైనా సభ సజావుగా సాగుతుందని ఆశిస్తున్నానని స్పీకర్ వ్యాఖ్యానించారు. అన్ని పక్షాల సభ్యులు సహకరిస్తే సభ సజావుగా సాగుతుందన్నారు. అన్ని అంశాలపై చర్చ జరుగుతుందని చెప్పారు.

అదేవిధంగా లోక్‌సభ సభ్యులు తమతమ నియోజకవర్గాల్లో చేపట్టిన మంచి పనుల గురించి కూడా సభలో చర్చించనున్నట్లు స్పీకర్ ఓంబిర్లా తెలిపారు. పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తనకు పెద్దన్న అంటూ పంజాబ్ కాంగ్రెస్ చీఫ్, భారత మాజీ క్రికెటర్ నవజ్యోత్‌సింగ్ సిద్ధూ చేసిన వ్యాఖ్యలపై కూడా స్పీకర్ స్పందించారు. లోక్‌సభ సభ్యులుగానీ, రాష్ట్రాల్లోని ఇతర చట్టసభల సభ్యులుగానీ పాజిటివ్‌గా మాట్లాడాలని సూచించారు. భారతీయులుగా ఏ దేశం మన దేశం కంటే గొప్పది కాదనే విషయాన్ని ప్రజాప్రతినిధులు విశ్వసించాలని ఓంబిర్లా హితవు పలికారు.

శాడిస్ట్‌కి మరోరూపం సీఎం జగన్..ప్రజల కష్టాలు కనపడట్లేదా.. నారా లోకేష్..

అమరావతి, నవంబర్ 20:ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే పేరుతో గాల్లో తిరుగుతున్నారని, నేలకు దిగితే జనం వరద కష్టాలు కనిపిస్తాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకుని శాడిస్టిక్ ఆనందం పొందారని మనం చరిత్ర పుస్తకాలలో చదువుకున్నామని, ఇప్పుడు నీరోకి మరో రూపం జగన్‌రెడ్డిని ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. తాను పుట్టిన గడ్డ, తనకి అధికారం కట్టబెట్టడంలో కీలకపాత్ర పోషించిన రాయలసీమ మొత్తం అకాలవర్షాలకు అల్లకల్లోలమైతే కనీసం అటువైపు కన్నెత్తి చూసే ఆలోచన కూడా జగన్‌రెడ్డికి రాలేదన్నారు. మరోవైపు అదానీతో విందులు-వాటాల చర్చలు, కుప్పంలో ఓడిపోయిన చంద్రబాబు మొఖం చూడాలనే సైకో కోరికలతో తనకు జనం కష్టాలు పట్టవని స్పష్టంగా ముఖ్యమంత్రి చెప్పకనే చెబుతున్నారు. వాతావరణ హెచ్చరికలను పట్టించుకోకుండా క్షుద్రరాజకీయాలలో గడిపిన జగన్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాయలసీమలో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. కుప్పంలో దొంగ ఓట్లు వేయించే శ్రద్ధ ముంపులో ఉన్న బాధితుల పట్ల కనబరిచితే కొందరికైనా సాయం అందేదన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకున్నా కురుస్తున్న భారీ వర్షాలకు సీఎం సొంత కడప జిల్లాలో 30 మంది గల్లంతవ్వగా 12 మంది చనిపోతే..ఏం జరిగిందో కనుక్కునే తీరిక లేని ముఖ్యమంత్రిని ఏమనాలి? వరదలకు వాగులు, నదులు పొంగిపొర్లుతూ డ్యాములు ప్రమాదకరస్థితికి చేరి రాష్ట్రానికి వరద ముప్పు ఉందని తెలిసినా ముఖ్యమంత్రి పట్టించుకునే తీరికలేకుండా తన వ్యాపారలావాదేవీలు, పారిశ్రామికవేత్తలతో కమీషన్ల భేటీలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు.

గల్లంతైన వారి ఆచూకీ తెలియక కుటుంబనభ్యుల ఆందోళనలు, జలదిగ్బంధంలో గ్రామాలు, నిరాశ్రయులైన ప్రజలు, పోయిన ప్రాణాలు, కొట్టుకుపోయిన పంటలు, మృత్యువాతపడిన గేదెలు-ఆవులు, జీవాలు ?ఇదే రాయలసీమ, నెల్లూరులో వరద ముంపులో కనిపించే విషాద దృశ్యాలు. గాల్లో తిరిగితే ఈ విషాదాలు సీఎంగారికి ఎలా కనిపిస్తాయి? అందుకే నేలమీద ఈ కష్టాలు చూడాలని కోరుతున్నాను. వరదకష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం వస్తుందని ఎదురుచూడటం వృథా, ముంపుబాధితులకు సాయమందించేందుకు అధికారులు వస్తారనేది భ్రమ. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు హుదుద్, తిత్లీ వంటి మహావిలయాల సమయంలోనూ బాధితులకు అండగా నిలిచాం..ఇప్పుడు అధికారం మనకు లేకపోయినా, సాయం చేసే మనసు-స్పందించే మానవత్వం ఉంది. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఇతర అనుబంధ విభాగాలు వరద ముంపు ప్రాంతాలలో బాధితులకు మీకు చేతనైన సాయం చేయండి..ఆపదలో వున్నవారిని ఆదుకోండని తెలిపారు.

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం : మాధవీలత

న్యూఢిల్లీ, నవంబర్ 20:ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. ఈరోజు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి జిల్లా కోర్టు సెంటర్ వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ?ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఖాజావలి, తహసీల్దార్ సునీల్ బాబు, వీఆర్వోలు, బీఎల్ వోలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన త్రిదండి చినజీయర్ స్వామి

అమరావతి, నవంబర్ 20: త్రిదండి చినజీయర్ స్వామివారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా రామానుజాచార్యులు అవతరించి వెయ్యేండ్లు అవుతున్న సందర్భంగా హైదరాబాద్ శివార్లలోని ముచ్చింతల్ ఆశ్రమంలో తలపెట్టిన సహస్రాబ్ది మహోత్సవాలకు రావాలని సీఎం జగన్‌ను ఆహ్వానించారు. చినజీయర్ స్వామికి స్వాగతం పలికిలిన సీఎం జగన్ ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.

రామానుజా చార్యుని సహస్రాబ్ది ఉత్సవాలు వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా 1035 కుండ శ్రీలక్ష్మీనారాయణ మహాక్రతువు, 108 దివ్యదేశ ప్రతిష్ఠ, కుంభాభిషేకం, స్వర్ణమయ శ్రీరామానుజ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఆర్యన్ కు వ్యతిరేకంగా సాక్ష్యాల్లేవ్: బాంబే హైకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 20:బాంబే డ్రగ్స్ కేసులో షారుఖ్ తనయుడు ఆర్యన్ నేరం చేసినట్టు సాక్ష్యాలు లేవని బాంబే హైకోర్టు పేర్కొంది. ఈ క్రమంలో పలు కీలక వ్యాఖ్యలు చేసింది కోర్టు. క్రూయిజ్ షిప్ డ్రగ్ కేసులో ఆర్యన్ ఖాన్‌కు బెయిల్ మంజూరు చేస్తూ అక్టోబర్-28న బాంబే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును ఇవాళ (20-11021) విడుదల చేసింది. 14 పేజీల ఉత్తర్వులో.. ఆర్యన్ ఖాన్‌తో పాటు మరో ఇద్దరు సహ నిందితులున్నారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ కింద నేరానికి పాల్పడ్డారనడానికి సంబంధించి ఎలాంటి ప్రాథమిక సాక్ష్యం లేదని జస్టిస్ నితిన్ సాంబ్రే పేర్కొన్నారు.

ఈ ఇష్యూపై ప్రతివాది రికార్డు చేసిన మెటీరియల్‌కు సంబంధించి.. ఈ కోర్టు దరఖాస్తుదారులకు వ్యతిరేకంగా ఎటువంటి సానుకూల సాక్ష్యాలను గుర్తించలేదు అని ఆ ఉత్తర్వులో కోర్టు పేర్కొంది. నిందితులు క్రూయిజ్‌లో ప్రయాణిస్తున్నందున, నిందితులపై సెక్షన్ 29 నేరాన్ని ప్రయోగించడానికి కారణం కాకూడదని కోర్టు పేర్కొంది. దరఖాస్తుదారులపై కుట్ర కేసును రుజువు చేయడానికి సాక్ష్యాధారాల రూపంలో ప్రాథమిక అంశాలు ఉండాలనే వాస్తవాన్ని ఈ కోర్టు నున్నితంగా తెలుసుకోవాల్సిన అవసరముందని న్యాయమూర్తి ఆ తీర్పులో పేర్కొన్నారు.

టూరిస్టులకు మరిన్ని సౌలతులు.. నాగులబండ వద్ద త్రీ స్టార్ హోటల్

సిద్దిపేట, నవంబర్ 20: : సిద్దిపేట శివారు నాగుల బండ వద్ద నిర్మిస్తున్న టూరిజం హోటల్‌ను మంత్రి హరీష్ రావు టూరిజం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్మాణ పనులు క్షుణ్ణంగా పరిశీలించారు. వచ్చే నెలలో ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిద్దిపేట ప్రాంత వాసులు, కీలక అధికారులు, విదేశాలు, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు ఇక్కడ వర్యటించిన సందర్భాల్లో వారు హైదరాబాద్ నుండి రాకపోకలు సాగిస్తుంటారని, అలాంటివారి కోసం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలోని నాగులబంద వద్ద త్రీ స్టార్ లెవల్‌లో టూరిజం హోటల్‌ను నిర్మిస్తున్నట్లు, మూడు స్యూట్ రూమ్స్, 28 గెస్ట్ రూమ్స్ రెస్టారెంట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

తక్కువల ధరకు మంచి టిఫిన్, భోజనంతోపాటు సౌకర్యవంతమైన వసతిని వెయ్యి మందితో ఫంక్షన్ చేసుకునే వీలుగా బాంకెట్ హాల్ ఏర్పాటు చేశామని, విశాలమైన లాన్‌లో కూడా ఫంక్షన్‌లు చేసుకునేలా సిద్దిపేట ప్రజల అవసరాల నిమిత్తం త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నామన్నారు. సిద్దిపేట కళలకు, కళాకారులకు పెట్టింది పేరు అని, ఆ కళను ఒడిసి పట్టేలా కాపు రాజయ్య, బాసిక్ బాలయ్య, రున్తుం, చేర్యాల నకాశి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, సుడా డైరెక్టర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే పరిపూర్ణ వికాసం సాధ్యం - ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): పుస్తక పఠనం తోనే మనిషిలో పరిపూర్ణ వికాసం జరుగుతుందని అగ్రహారం డిగ్రీ మరియు పిజి. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. తిరుకోవెల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల కళాశాలలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ విజ్ఞాన అభివృద్ధికి మరియు వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే వాడుకోవాలి అన్నారు. టీవీ, మొబైల్ మరియు సినిమా వంటి మాధ్యమాలకు బానిసగా మారకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాల గ్రంథాలయం లోని అపార విజ్ఞాన సంపదను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

కళాశాల గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించేందుకై వ్యాసరచన, పుస్తక సమీక్ష, క్విజ్ వంటి పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. డిజిటల్ గ్రంథాలయం, లైబ్రరీ బ్లాగు, ఈ-లైబ్రరీ సామాజిక గ్రూపులు వంటి సదుపాయాలను విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎల్లవేళల విజ్ఞానాన్ని పంచడానికి అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. తదనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్ . శ్రీనివాసులు, కే. రాజేష్ ఉపేందర్ రెడ్డి, అరవింద్, నర్సయ్య, దీపిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం ,ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి -జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

-ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం దినచర్యలో భాగంగా తీసుకోవాలి

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఆరోగ్యమేమహాభాగ్యం,ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు . యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో తడూర్ లోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరానికి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ముఖ్య అతిథిగా హాజరయి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం పోలీస్ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు .

ఈ వైద్య శిబిరంలో 200 మంది సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు సైతం గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థోపెటిక్, స్త్రీ సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులతో పరీక్షలు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి వైద్యులు తగు సూచనలు, సలహాలను అందజేయడం జరిగింది. ఈ శిబిరానికి హాజరయిన ప్రతి ఒక్కరికి బి.పి. షుగర్ పరీక్షలను నిర్వహించారు...ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ కుమారస్వామి ,ఆర్.ఐ యాదగిరి ,కార్డియాలజిస్ట్ శ్రీలత ,ఫిజీషియన్ జ్యోత్స్న ,ఆర్తో అక్బర్ ,ఫిజీషియన్ సంతోష్ ఆర్.ఆస్.ఐ లు పోలీస్ సిబ్బంది,మరియు పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

ధాన్యం కొనుగోలుపై కేంద్రం స్పష్టతనివ్వాలి: గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ: నూతన వ్యవసాయ చట్టాల రద్దు హర్షణీయమని శాసన మండలి మాజీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. అయితే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లపైనా కేంద్రం స్పష్టత ఇవ్వాలని, దీనికోసం బీజేపీ నేతలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నల్లగొండలోని తన నివాసంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తనను రెండోసారి ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మహాధర్నాతో చలనం వచ్చి, ప్రధాని మోదీ వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవడం హర్షణీయన్నారు. కానీ తెలంగాణలో ఎంత మొత్తంలో ధాన్యం కొంటారో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఎఫ్‌సీఐ కావాలనే గత యసంగిలో సేకరించిన ధాన్యాన్ని తరలించడం లేదని విమర్శించారు. అడ్డగోలు ప్రకటనలు మానుకుని ఇప్పటికైనా బీజేపీ, కాంగ్రెస్ నాయకులు భార్యతో వ్యవహరించాలని హితువు పలికారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తా..బాధితులను ఆదుకోండి..చంద్రబాబు నాయుడు..

అమరావతి, నవంబర్ 20:త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు..

టిడిపి నేతలకు ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు..ఈ మేరకు ఆయన పార్టీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద బాధితులకు పార్టీ శ్రేణులు అండగా నిలవాలన్నారు. వరద బాధితులకు ఆహారం, మందులు అందించాలని ? పసి పిల్లలకు పాలు, బిస్కెట్స్ అందించి ఆకలి తీర్చండని పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్ ట్రస్ట్, టీడీపీ ,ఐ-టీడీపీ ఆధ్వర్యంలో ఇప్పటికే చాలా ప్రాంతాలకు ఆహారం, మందులు పంపిణీ జరుగుతోందన్నారు.

ఇప్పటికే క్షేత్ర స్థాయిలో టీడీపీ శ్రేణులు సహాయక కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను ఆదుకోవడంలో టీడీపీ ఎప్పుడూ ముందు ఉంటుందని.. వరద బాధిత ప్రజలకు ప్రభుత్వం కంటే ముందే సేవలు అందించేందుకు రంగంలోకి ది